




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital








Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 10+4 వెల: 6.50




# సుపరిపాలనకు ఏడాది



## నేడే తల్లికి వందనం ప్రారంభం

- ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 సాయం
- నేడే తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లు జమ
- ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ వర్తింపు
- రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి

### పేదల సేవలో...

రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ

దీపం-2 పథకం ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4000 పింఛను లబ్ధిదారులకు ఏటా రూ.34,000 కోట్లు పంపిణీ

'మత్స్యకారుల సేవలో' పథకం కింద వేట నిషేధకాల భృతి రూ.20 వేలకు పెంపు

పి-4 కార్యక్రమంతో పేదరికం నుండి విముక్తి

### యువత కోసం పరిశ్రమలు - ఉద్యోగాలు

రూ.9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ

మొత్తం 8,50,000 పారిశ్రామిక ఉద్యోగావకాశాలు




### రైతుకోసం

పోలవరం, హంద్రీ-నీవా సహా అన్ని ప్రాజెక్టుల పనులపై ప్రత్యేక దృష్టి

90% సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్

జూన్ నెలలోనే అన్నదాత పథకం ప్రారంభం

### సామాజిక సంక్షేమం

బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు ఏటా రూ.1000 కోట్లతో ఆదరణ-3 పథకం

30 ఏళ్ళ కల... ఏపీలో ఎస్సీ వర్గీకరణ అమలు

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం

# సుపరిపాలనలో తొలి అడుగు

4.1

## ఉత్తరాంధ్ర నుండి రాయలసీమ వరకు అభివృద్ధి

రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం

జెట్ స్పీడ్‌తో భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు

మల్లవల్లిలో అశోక్ లే ల్యాండ్ పరిశ్రమ ప్రారంభం

బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ & పెట్రో కెమికల్ కాంప్లెక్స్

విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్

కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్


కడప జిల్లాలో కొప్పర్తి పారిశ్రామిక నోడ్

విశాఖ స్టీల్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల రివైవల్ ప్యాకేజీ

### సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు

Google, TCS (Tata Consultancy Services), ArcelorMittal, NVIDIA, LG, Reliance Industries Limited, XLRI, भारत इलेक्ट्रॉनिक्स Bharat Electronics, Daikin, HCL, एनटीपीसी NTPC, Tata Power, Suzlon — Powering a Greener Tomorrow, LuLu

"ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటికి ప్రగతిని, సంక్షేమాన్ని అందించాలని... అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్రాభివృద్ధిని సాధించి... రాష్ట్రాన్ని దేశంలో కెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. అందుకోసం ప్రజల ఆశీర్వాదం, మరిన్ని పథకాలు, ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉంది."





పూరీ జగన్నాథస్వామి ఆలయంలో బుధవారం 'స్నానపూర్ణిమ' వేడుకల దృశ్యం

# గ్రూప్-1 అభ్యరులకు ఇంటర్వ్యూలు

>> రయ్యే రోజునే ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుంది. స్పోర్ట్స్ క్యాటగిరీలో 42 మంది అభ్యర్థులకు ఈ నెల 17న ఎపిపిఎస్సీ కార్యాలయంలో సర్టిఫికెట్లను పరిశీలిస్తామని కార్యదర్శి తెలిపారు. గత నెల 3 నుంచి 9వ తేదీ వరకు ప్రధాన పరీక్షలు జరిగాయి. ఏరోజుకారోజు పరీక్ష సమయం ముగిసిన వెంటనే జవాబుపత్రాలను విజయవాడలోని ఎపిపిఎస్సీ ప్రధాన కార్యాలయానికి చేర్చారు. పరీక్షలు ఓ పక్క జరుగుతుండగానే మరో పక్క జవాబుపత్రాల మూల్యాంకనం కార్యాలయంలోనే ప్రారంభమైంది. ఈ సారి ఈ ప్రక్రియన నెల రోజుల్లోనే ముగించారు. ప్రతి జవాబుపత్రాన్నీ ఇద్దరు చొప్పున మూల్యాంకనం చేస్తారు. పకడ్బందీగా సీసీ కెమేరాల నీడలో మూల్యాంకనం జరిగిందని ఎపిపిఎస్సీ వర్గాలు తెలిపాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి, అనంతపురం పట్టణాల్లోని 13 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ప్రిలిమ్స్ నుంచి 4,497 మంది అర్హత సాధించారు. పరీక్షలు రాసిన వారి సంఖ్య తగ్గింది. ఎపిపిఎస్సీ ద్వారా జరిగే నియామకాల్లో గ్రూప్-1 పోస్టులే పెద్దవి.81 పోస్టుల భర్తీకి గ్రూప్-1 నోటిఫికేషన్(2023) ఇచ్చారు. ఈ పోస్టుల్లో డిప్యూటీ కలెక్టర్లు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్స్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,డిప్యూటీ సూపరింటెండెంట్ జైళ్ళు,డివిజనల్/డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్లు,రీజినల్ ట్రాన్స్ పోర్టు ఆఫీసర్లు,బీసీ,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు,డిప్యూటీ రిజిస్ట్రార్( కో-ఆపరేటివ్ సొసైటీ),మున్సిపల్ కమీషనర్ గ్రేడ్-1,అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్,అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్,అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ వంటివి ఉన్నాయి.

# నేటినుంచి 'తల్లికి వందనం'

>> బాబు చర్చించారు.సమావేశంలో ఆయన తల్లివందనం కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విద్యామంత్రి నారా లోకేష్ తీసుకున్నారు.ఏయే కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుంది తెలసుకున్నారు. కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు.అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 30న క్వాంటమ్ మిషన్‌పై రాజధానిలో వర్కుషాప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాలీ నిర్మాణం నుంచి ప్రతి అంశంపై అత్యంత శ్రద్ధ తీసుకోవాలని, ఐకానిక్‌గా బిల్డింగ్ నిర్మాణం జరగాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి నిర్మించిన బిల్డింగ్ ఐకానిక్‌గా ఎలా నిలిచిందో అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ కూడా ప్రత్యేకంగా నిలవాలని అన్నారు. మిషన్ అజెండాను, కార్యాచరణను అధికారులు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ మిషన్‌కు ముఖ్యమంత్రి నేతృత్వం వహిస్తే, ఐబిఎం సారథ్యం వహిస్తుందని పేర్కొన్నారు. 2025-27 మొదటి దశగా, 2027-30 రెండో దశగా పూర్తి చేస్తారని పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో రూ.4 వేల కోట్లు ఖర్చు కానుందని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ మిషన్‌కు డైరెక్టర్‌ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 12వ తేదికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఈ ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. అదేరోజు కూటమి ఎంపిలు, ఎమ్మెల్యేలతో అమరావతిలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలో స్పష్టమైన మార్పు చూపించినట్లు చెప్పారు. ఈ కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రభుత్వ పనితీరు, పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నామని, ప్రతి సమాచారాన్ని తెప్పించుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావిస్తున్న పోలవరం బనకచర్ల ప్రాజెక్టును హ్యామ్ (హైబ్రిడ్‌యాన్యుటీ) విధానంలో చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. నెలాఖరులోపు ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. టెండర్లకు సంబంధించి రాష్ట్రస్థాయి సాంకేతిక కమిటీ డ్రాఫ్ట్ డాక్యుమెంట్ రూపొందించడం, సాంకేతిక నిపుణుల పరిశీలన తదితర అంశాలు ఈలోగా ముగియాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు 81,900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.దీనిలో 50 శాతం మొత్తాన్ని (రూ.40,900 కోట్ల మొత్తాన్ని) ఇపి రుణంగా పొందాలని నిర్ణయించినట్లు ఈ సమావేశంలో సిఎం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటుగా 20శాతం మొత్తం (రూ.16,380 కోట్లు) సమకూరుస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు. మరో20శాతం మొత్తాన్ని హ్యామ్ విధానంలో సేకరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీగా 10శాతం (రూ. 8,190 కోట్లు) ఖర్చు చేస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు డిపిఆర్ ఆమోదం అన్నీ అనుకున్న సమయానికి జరగాలని, భూసేకరణకూ సిద్ధంగా ఉండాలని సిఎం సూచించారు. జలహారతి కార్పొరేషన్ కింద ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు వీలుగా స్పెషల్ పర్పస్ వెహికల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె,విజయానంద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



యోగాలో కృష్ణానదిలో వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంలో సంబంధిత ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న ఎంపీ శివనాథ్,ఐఎఎస్ అధికారులు అజెయ్‌జైన్,ముకేష్‌కుమార్‌మీనా, లక్ష్మీశ

# 2 వేల మందితో 'కృష్ణా యోగా'

>> నుంచి చిరు జల్లుల సవ్వడి చేస్తూ కృష్ణా తీరం ఆహ్లాదకర వాతావరణం సంతరించుకుంది. నగరంలోని బెరం పార్కు వద్ద కృష్ణమ్మ తీరం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నేతృత్వంలో నిర్వహించిన వాటర్ క్రాఫ్ట్ ఫ్లోటింగ్ యోగా మెగా ఈవెంట్‌లో పాల్గొనేందుకు యోగా ప్రియులు విశేషంగా తరలిరావడంతో పులకించింది. ఉదయాన్నే బెరం పార్కుకు చేరుకున్న పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రలకు యోగా ప్రియులు హర్షధ్వానాలతో స్వాగతంపలికారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన యోగా ఔత్సాహికులు పంట్లు, బోట్లు, స్పీడ్ బోట్లు, కయాక్స్ బోట్లు, శాండ్ బోట్లు, జెట్ స్కీ, లైఫ్ బోట్లు వంటి 201 వాటర్ క్రాఫ్టులతో పాటు నదీ తీర ప్రాంతంలో ఏర్పాటుచేసిన పచ్చని తివాచీలపై 2000 మంది యోగాసనాలు ఆచరించడంతో కృష్ణమ్మ ఒడి పులకించింది. ప్రపంచ రికార్డు సాధించాలన్న జిల్లా యంత్రాంగం ఆశయం నెరవేరింది. యోగాసనాలను ఆద్యంతం నిశితంగా పరిశీలించిన వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్.. యోగా కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, యోగాసనాలను ఆచరించిన విధానం, తరలివచ్చిన ఔత్సాహికులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రపంచ రికార్డు సాధించినట్లు వేలాది మంది హర్షధ్వానాల మధ్య రికార్డు సాధించినట్లు ప్రకటించారు. ఓ నదిలో అత్యధిక మందితో వివిధ రకాల అత్యధిక బోట్లపై యోగాసనాలు చేసి ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నట్లు ధ్రువీకరిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిఎడి పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రహెచ్‌ఎంలకు సర్టిఫికెట్ అందించారు.

**కలెక్టర్ అపూర్వ లీడర్‌షిప్ ఫలితం ఈ ప్రపంచ రికార్డు:**

న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వం, ఆయన బృందం అపూర్వ కృషికి ఫలితం ప్రపంచ రికార్డు అని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ (డబ్ల్యూఆర్‌యూ) న్యాయనిర్ణేత షరీఫ్ హానిఫ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమష్టి కృషి, నిబద్ధత ఫలితంగా పవిత్ర కృష్ణా నదీ తీరం సరికొత్త ప్రపంచ రికార్డుకు వేదికయిందన్నారు. ఇన్నొవేషన్, హెల్త్, ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ పరిరక్షణపట్ల జిల్లా అధికార యంత్రాంగం, ప్రజల చిత్తశుద్ధికి ఇది గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐక్యత, శ్రేయస్సు, సంస్కృతీ సంప్రదాయాల పట్ల నిబద్ధతను చాటిచెప్పేలా ఈ రికార్డుతో విజయవాడ ప్రజలు గొప్ప సందేశాన్ని ఇచ్చారని.. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు షరీఫ్ హానిఫ్ తెలిపారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు.అందరికీ ఆదర్శంగా నిలవాలనే తపన వారిలో కనిపిస్తుందని.. ఆ నిబద్ధత ఫలితమే నేటి ప్రపంచ రికార్డు అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, విఎంసి, ప్రజల సమష్టి కృషితో రికార్డు సొంతమైందని.. బెరం పార్కు, పున్నమి ఘాట్ వద్ద నదీతీరం గతంలోనూ వివిధ ప్రపంచ రికార్డులకు వేదికగా నిలిచిందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆశయానికి అనుగుణంగా 5000 డ్రోన్లతో మెగా డ్రోన్ షోతో ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. గౌరవ ప్రధాని సమక్షంలో ఈ నెల 21న విశాఖలోనూ అయిదు లక్షల మందితో యోగాసనాలు ఆచరించి ప్రపంచ రికార్డు సాధించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**ఐక్యతకు, సమష్టి కృషికి ప్రతీక**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఆహ్లాదకర వాతావరణంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన మెగా యోగా ఈవెంట్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని.. యోగాంధ్ర2025లో ప్రపంచ రికార్డు సాధించినందుకు ఆనందంగా ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా దాదాపు రెండు కోట్ల మంది యోగాలో పాల్గొంటున్నారన్నారు. ఆంధ్రాను యోగాంధ్రగా మార్చడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అజయ్ జైన్ పిలుపునిచ్చారు.

# ఉపరితల ద్రోణి ప్రభావంతో 2 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితల ద్రోణి ప్రభావంతో రానున్న 2 రోజులపాటు రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు హోర్డింగ్‌లు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు వంటి వాటి దగ్గర నిలబడ వద్దని సూచించారు. ప్రకాశం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో బుధవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉదని తెలిపారు.

విజయనగరం, పార్వతీపురం మన్యం, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో బుధవారం 40 నుంచి 41 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సన్నుపురాయి లీజుల రద్దు

>> అయితే భారతి సిమెంట్ అనుమతులు పొందలేదు. రఘురామ్ సిమెంట్స్ నుంచి భారతి సిమెంట్ కార్పొరేషన్‌గా మారిన విషయాన్ని తెలియజేయనందున లీజ్ విత్‌డ్రా చేసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం 2016లో తాఖీదు ఇచ్చింది. దీనిపై భారతి సిమెంట్ హైకోర్టును ఆశ్రయించగా స్టేటస్‌కో వచ్చింది. తర్వాత 2021లో కేంద్రం మరో సవరణ తెచ్చింది. ఖనిజాన్వేషణ లీజు పొంది, తర్వాత మైనింగ్ లీజుకు దరఖాస్తు చేసుకున్నవాళ్లు అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే లీజు రద్దవుతుందని పేర్కొంది. అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్(తిదిది)కు వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలంలో 2,463 ఎకరాల్లో సున్నపురాయి లీజుకు 2010లో అప్పటి ప్రభుత్వం లీజ్ జారీచేసింది. ఆ సంస్థ 2017నాటికి కూడా అన్ని అనుమతులు పొందలేకపోయింది. లీజు రద్దు కానుండటంతో, హైకోర్టును ఆశ్రయించింది. తర్వాత 2022లో తిదిది సిమెంట్స్‌ను అదానీ సిమెంట్స్ చేజిక్కించుకుంది. అప్పటి నుంచి అదానీ కంపెనీ లీజు పొందేందుకు ప్రయత్నాలు ఆరంభించింది. దరఖాస్తుదారు వాదన విని నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు 2023లో ఆదేశాలిచ్చింది. అనంతరం ఏసీసీకి 2,463 ఎకరాల్లో లీజు కేటాయిస్తూ గత ప్రభుత్వం 2023, నవంబరు 15న ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఆదేశాలనే భారతి సిమెంట్ తనకు అనుకూలంగా మలుచుకుందని అభియోగం.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం భారతీ సిమెంట్ సున్నపు రాయి లీజు రద్దుకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేసిందంటున్నారు.

## 15,16 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు

### - ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్తప్రతినిధి :** రైతులకు నష్టంవాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు. త్రోవ గుంట పొగాకు కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బుధవారం పరిశీలించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మార్కెటింగ్ ఇబ్బందులు వ్యాపారులు కూడా రైతులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఈనెల 15 16 తేదీల నుంచి మార్కెట్ ద్వారా పొగాకు కొనుగోలు చేయడం జరుగుతుందని స్పష్టంచేశారు. హై గ్రేడ్ పొగకుతో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా రైతుల నుంచి కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆరు కాలం పండించిన రైతుకు ఎటువంటి నష్టం జరగకూడదని వ్యాపారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మార్కపేట అధికారులను హై, మీడియం గ్రేడ్‌తో పాటు లో గేడ్ పొగాకును కూడా రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. రెండేళ్లుగా పొగాకు కొనుగోలుతో వ్యాపారులు, కంపెనీ ప్రతినిధులు మంచి లాభాలు పొందారని గుర్తు చేశారు. అధిక ఉత్పత్తితో ప్రస్తుతం ఉన్న తక్కువ డిమాండ్ దృష్ట్యా రైతుల నుంచి పూర్తి స్థాయిలో పొగాకు కొనుగోళ్లకు బయ్యర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొగాకు రైతులకు నష్టం వస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ఉత్పత్తి ఎక్కువ అవడం వల్ల వచ్చిన మార్కెటింగ్ ఇబ్బందులను అధిగమించి, వ్యాపారులు కూడా పొగాకు రైతులకు సహకరించాలని కోరారు.

# భారత్ ముందంజ

>> గుండాల గోపీనాథరెడ్డి, రాటకొండ విశ్వనాథ్, భాస్కర్, వరప్రసాద్, బిజెపి నేత నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు,

**పోలీస్‌గ్రౌండ్‌లో మొక్కలునాటిన కేంద్రమంత్రి:**

ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు ఏక్ ఫేడ్ మాకే నామ్ అనే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా మొక్కలునాటే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. తిరుపతి పర్యటనలో తాను తిరుపతి పోలీసు గ్రౌండ్‌కు చేరుకుని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుతో కలసి మొక్కలు నాటడం మరచిపోలేనిదన్నారు. విద్యార్థులు,యువత అందరూ కలసికట్టుగా మొక్కలునాటి పచ్చదనం పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి నగర పరిరక్షణ, భద్రత,ప్రశాంతతకు, నేరస్థుల కట్టడికి అధునాతన డ్రోన్ నిఘా వ్యవస్థ గురించి ఎస్పీ కేంద్రమంత్రికి వివరించారు.

# మధ్యంతర బెయిలు

>> వివిధ కేసుల్లో ఆయన రిమాండ్ ఖైదుగా ఉన్నారు. అయితే వివిధ అనారోగ్య కారణాలతో ఆయన ఇబ్బంది పడుతున్నారు.తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆయన నిన్న విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.ప్రత్యేక వార్డులో చికిత్స అందించారు.వైద్యుల సూచనను అనుసరించి, ఆయనకు ఆస్పత్రిలో ఇన్‌పెషెంట్ చికిత్స అవసరమని పిఎస్ఆర్ తరపు న్యాయవాదులు విజయవాడ కోర్టుకు వివరించారు. దాంతో పిఎస్ఆర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 12-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
కృ.పాడ్యమి మ.2.25
మూల రా.9.55
వర్జ్యం ఉ.8.04-9.46
దు.ఉ.9.58-10.50, మ.3.13-సా.4.05
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**వృషభం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రయాణాలు.

**మిథునం:** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి, వృత్తి- వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**కన్య :** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**తుల :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

**వృశ్చికం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**మీనం :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'యోగాంధ్ర' కోసం 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్11 ,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర కోసం ఇప్పటికే 2 కోట్లకు పైగా యోగాభిలాషుల రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు ఎపి వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఈ నెల21 విశాఖలో ప్రపంచ యోగా దివస్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ఉత్సవాలు హాజరవుతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో 10 రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన ప్రజా స్పందనపై లభించందంటూ 'ఎక్స్', ఎఫ్‌బి సామాజిక మాధ్యమాల వేదిక హర్షం మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యక్తం చేసారు.రాష్ట్ర ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన టార్గెట్లను దాటి ముందుకు సాగుతోంది. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు నెల రోజుల పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు కల్పించారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు, యోగాసక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్ మరియు వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి ప్రగతి నమోదైంది.

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ జరిగింది. రాష్ట్రంలో యోగా పట్ల వెల్లడవుతున్న భారీ ప్రజా స్పందనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. దేశంలో యోగా వ్యాప్తిని ఉద్యమంలా చేపట్టి ప్రజలందరూ యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం సాకారమవడానికి, రాష్ట్రంలో ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి యోగాంధ్ర పట్ల ప్రజా స్పందన అద్దం పడుతోందని మంత్రి తెలిపారు. జూన్ 10 రాత్రి వరకు జరిగిన యోగాంధ్ర కార్యక్రమ ప్రగతి వివరాల్ని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి శ్రీ ఎం.టి.కృష్ణబాబు మంత్రి శ్రీ నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి నివేదించారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా చేపట్టిన యోగా కార్యక్రమాలు ఇప్పటి వరకు 16 జిల్లాల్లో జరిగాయి. గుర్తించబడిన 100 పర్యాటక కేంద్రాల్లో ఇప్పటివరకు 62 చోట్ల యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు.

# 9500 కోట్లతో రైల్వే అభివృద్ధి పనులు

## ఎయిర్‌పోర్టును తలదన్నేలా తిరుపతి రైల్వేస్టేషన్ అభివృద్ధి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**రాజంపేట అర్బన్, జూన్ 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైల్వేకు సంబంధించి 9500 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలో రైల్వే రేఖలు మారిపోయాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో రైల్వే పరంగా అభివృద్ధి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లే హజ్రత్ నిజాముద్దీన్ ఎపి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు రాజంపేటలో స్టాపింగ్ ఏర్పాటు చేయడంతో బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి రైలు ప్రారంభించారు.

అనంతమైన ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ తిరుపతి రైల్వే స్టేషన్ అభివృద్ధి ఎయిర్ పోర్టును తలదన్నే రీతిలో 500 కోట్ల పైబడి వ్యయంతో జరుగుతుందన్నారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమైన రైల్వే అభివృద్ధి, కొత్త లైన్లు ,కొత్త రైళ్లు నేడు దక్షిణ భారతదేశంలో కూడా ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందంటే అందుకు కారణం ప్రధాని మోడీ దార్శనికత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ ప్రధాన కారనమన్నారు . విజన్ ఉన్న నేతలు ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు .విజన్ ఉన్న వారికే ఓటు వేసి మరింత అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో గుంటూరు డిఆర్ఎమ్ సుధేష్ణ సింగ్, టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, రాజంపేట రైల్వే స్టేషన్ ఎస్ఎస్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధరకోసం పోరాటం

>> డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రైతులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయని, వ్యవసాయం దండగ అనేది పరిపాలన సాగిస్తున్నారని వైయస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. పొగాకు, వరి, మిర్చి, పత్తి, కోకో వంటి ఎన్నో రకాలైన పంటలకు మద్దతు ధర లభించక రైతులు విలవిలల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో (పర్చూరు, కొండపి) ఇటీవల ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన పరిస్థితి. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా యాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6వేలు కాకుండా మరో రూ.20వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు.

**మా హయాం రైతులకు స్వర్ణ యుగం:**

మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతి రైతుకు అదనంగా రూ.10వేలు ఇచ్చే వాళ్లం. పారదర్శకంగా ఉచిత భీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశాం. మార్కెట్‌లో పోటీ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుండా ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదు ఎకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది మా హయాంలో రైతులకు సువర్ణ యుగమన్నారు.

# రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

>> భాగంగా కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.3,800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందన్నారు.

# జర్నలిస్టు కృష్ణంరాజు అరెస్ట్

## అమరావతి రాజధాని మహిళలపై అభ్యంతర వ్యాఖ్యల కేసు



**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానిమహిళలపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలుచేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా పట్టుకున్నారు. కృష్ణంరాజు వెంట ఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమరావతి దేవతల రాజధానికాదు వేశ్యల రాజధాని అంటూ కృష్ణంరాజు మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలుచేసిన కేసులో ఏ1నిందితుడిగాఉన్న అతడిని ముందస్తు సమాచారాన్ని అనుసరించి గుంటూరుజిల్లా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ని తుళ్లూరు పోలీసులు మంగళగిరి తీసుకు వస్తున్నారు. మరోవైపు ఇదే వ్యవహారంలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించారు.ఓ న్యూస్ ఛానల్‌లో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజుపాల్గొన్నారు.జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి వేశ్యలరాజధాని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తం ప్రజల్లో తీవ్రనిరసనవ్యక్తమైంది. ఆక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావు, జర్నలిస్ట్ కృష్ణంరాజుతోపాటు సాక్షియాజమాన్యం క్షమాపణలుచెప్పాలని ప్రజలు ఆందోళనలు చేపట్టారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

12-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 131 పేజీలు: 10+4 వెల: 6.50


భర్తను నేనే హత్య చేయించా: సోనమ్ 5లో

దిగ్విజయ్ సోదరునిపై కాంగ్రెస్ బహిష్కరణ వేటు

## కూటమి పాలనకు యేడాది పూర్తి

### నేడు భారీ బహిరంగ సభ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై రేపటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో రేపు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఎపి సచివాలయం వెనక సభ ఏర్పాట్లు చేస్తు న్నారు అధికారులు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు హాజరుకానున్నారు.

అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవు తున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.



బుధవారం విజయవాడలో కృష్ణానది పడవలపై యోగాసనాలు చేస్తున్న అభ్యాసకులు

## 2 వేల మందితో 'కృష్ణా యోగా'

### ప్రపంచ రికార్డు సృష్టించిన విజయవాడ

### వివిధ రకాల పడవలపై రెండువేలమంది యోగాసనాలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని బెరం పార్క్ వద్ద కృష్ణా నదిలో నిర్వహించిన యోగా కార్యక్రమం వరల్డ్ రికార్డ్ సృష్టించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా కృష్ణా నదిలో 2000 మంది వివిధ రకాల పడవలపై యోగాసనాలు వేసి వరల్డ్ రికార్డు నెలకొల్పారు. యోగాను ప్రతి ఇంటికి పరిచయం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నీ ప్రముఖమైన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వామ్యంచేయాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని తూచాతప్పకుండా అధికార యంత్రాంగం పాటిస్తోంది. యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్స్ పేరిట కార్యక్రమం జరిగింది. బుధవారం తొలి జాము >>2

# నేటినుంచి 'తల్లికి వందనం'

### కూటమి పాలన యేడాది పూర్తి సందర్భంగా తల్లులకు సిఎం చంద్రబాబు మరో కానుక

### 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు

### ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ'

### నేడు రాష్ట్రమంతా స్వర్ణాంధ్ర వేడుకలు



బుధవారం తల్లికి వందనం నివేదిక అంశాలను సిఎం చంద్రబాబుకు వివరిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో ప్రజలకుఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. రాక్షసపాలనకు వ్యతిరేకంగా ప్రజల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు మంచిని కోరుకుని తమకు అధికారం ఇచ్చారన్నారు. ఎపి మహిళలు పూర్తిగా కూటమి పక్కన నిలిచారన్నారు. సూపర్ సిక్స్‌లో మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్‌ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు ఈ నెల 12న తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు గురువారం ఖాతాల్లో జమ చేయనున్నదన్నారు. ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుందన్నారు.67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపుతల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేస్తారు. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆవిద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేస్తారు. విధి విధానాలను ఖరారు చేస్తూ నేడు జీ.వో విడుదల చేస్తారు.

సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం2 పథకాలు ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరి పాలన స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయిలో వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సాయంత్రం మంగళగిరిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ క్రమంలో ఏడాది ప్రభుత్వం అమలు చేసిన ఎన్నికల వాగ్దానాలు ఇతర అంశాలపై సిఎం చంద్ర >>2

# అభివృద్ధిలో భారత్ ముందంజ

### • కేంద్ర ప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది పేదలకు లబ్ధి • రాష్ట్రానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం • నారీశక్తికి మరింత ప్రోత్సాహం: కేంద్రమంత్రి బండి సంజయ్



బుధవారం తిరుపతిలో మోడీ పాలనపై ఫోటోఎగ్జిబిషన్ వీక్షిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**తిరుపతి, జూన్ 11ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ సత్తాఏంటో గత 11 సంవత్సరాలలో దేశప్రజలు గమనించారని, అభివృద్ధి, సంక్షేమం, దేశభక్తి మోడీ పాలనలో కనిపిస్తున్నాయని కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ తెలిపారు. మోడీ పాలనపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశాలలో భారత్ ప్రస్తుతం 4వ స్థానంలో ఉందని, త్వరలో అగ్రస్థానంలో నిలబడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ పథకాలతో కోట్లాదిమంది నిరుపేదలు లబ్ధిపొందుతున్నారని, గరీభ్ కళ్యాణ్, అన్న యోజన, పిఎం ఆవాస్‌యోజన, జన్‌ధన్‌అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్, స్వనిధి, ముద్రయోజన, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. కేంద్రంహోంశాఖ సహాయమంత్రి హోదాలో తొలి సారిగా బుధవారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బండి సంజయ్ మధ్యాహ్నం ఓ సమావేశపు హాల్‌లో తిరుపతిజిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలసి సుదీర్ఘంగా మోడీ పాలనపై చర్చించారు. ఇక్కడ గత 11సంవత్సరాల ప్రధాని మోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి, పలు ప్రాజెక్టులు నిర్మాణం,రాష్ట్రానికి వచ్చిన నిధులు, కొత్త ప్రాజెక్టులుపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను బండి ఆసక్తికరంగా తిలకించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, రాష్ట్రానికి అవసరమైన నిధులను కేటాయిస్తున్నామన్నారు. మోడీ పాలనలో దేశం స్వర్ణయుగంవైపు పరుగులు తీస్తోందన్నారు. పేదలకు సంక్షేమపాలన 11సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు.

నారీశక్తికి మరింత ప్రోత్సాహం కల్పిస్తామని, పేదబడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నారన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాదిమంది పేదల కుటుంబాల్లో ,ప్రజల జీవితాల్లో వెలుగులునింపిన ఘనత నరేంద్రమోదీకి దక్కుతుందన్నారు. వికసిత్ భారత్‌తో అగ్రరాజ్యాలకు ధీటుగా పోటీపడుతూ భారతదేశంలో బిజెపి సుపరిపాలన అందిస్తున్నదని బండి ఉద్ఘాటించారు. అంతకుముంతు తిరుపతికి వచ్చిన ఆయనకు బిజెపి రాష్ట్రకార్యదర్శులు, టిటిడి బోర్డు మెంబర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్, తిరుపతిజిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ >>2

# రూ. 80వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు

### సస్యశ్యామలం కానున్న 'సీమ'

### హంద్రీ నీవాకు నిధులివ్వని గత ప్రభుత్వం: మంత్రి నిమ్మల

**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :** రాయలసీమను రత్నాలసీమగా మార్చడానికి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి, జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం బనకచర్లను 80వేల కోట్ల రూపాయలతో నిర్మించబోతున్నట్లు ఆయన విశదీకరించారు. ఈ బృహత్తర కార్యక్రమం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని, రతనాలసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని, జరుగుతున్న అభివృద్ధిని వైఎస్సార్సీ ఓర్వలేక పోతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధికి వక్ర భాష్యాలు చెబుతోంది అన్నారు. మొసలి కన్నీరు కారుస్తూ అభివృద్ధి పనులకు అడ్డు తగులుతోందన్నారు. వైఎస్సార్సీ ఖాళీ చిల్లు కుండఇస్తే ఆ సవాళ్లను అధిగమించి చంద్రబాబు అభివృద్ధి



బుధవారం తడకనపల్లెలో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

సంక్షేమాన్ని సమర్థంగా ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. కర్నూలు జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. అందులో >>2

## 23 నుంచి గ్రూప్-1 అభ్యరులకు ఇంటర్వ్యూలు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-1 (నోటిఫికేషన్ నంబర్ 12/2023) ప్రధాన జవాబుపత్రాల మూల్యాంకన ఫలితాలు వెలువడ్డాయి. ప్రకటించిన జాబితాలో ఉన్న అభ్యర్థులకు ఈ నెల 23 నుండి 30వ తేదీ వరకు ఇంటర్వ్యూలు జరుపుతామని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి పి.రాజబాబు వెల్లడించారు. 1:2 నిష్పత్తిలో సుమారు 182 మందికి రెండు బోర్డుల ద్వారా ఇంటర్వ్యూలు జరగనున్నాయి. మరో బోర్డు ఏర్పాటుకు కూడ అవకాశంఉంది. విజయవాడ లోని ఎపిపిఎస్సీ కార్యాలయంలోనే మౌఖిక పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్వ్యూల నిర్వహణ తేదీల షెడ్యూలును విడిగావిడుదల చేయనుంది. ఇంటర్వ్యూలకు హాజ >>2

## పిఎస్ఆర్‌కు మధ్యంతర బెయిలు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ కేసుల్లో విజయవాడ జైలు రిమాండ్ ఖైదీగాఉన్న ఐపిఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఊరట లభించింది. విజయవాడ కోర్టు ఈనెల 26 వరకు వైద్యం కోసం మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందిజ ప్రస్తుతం విజయవాడ జిజిహెచ్‌లో చికిత్స పిఎస్ఆర్ పొందుతున్నారు. >>2



బుధవారం పొదిలిలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ సిఎం వైఎస్ జగన్

## పొగాకు గిట్టుబాటు ధరకోసం పోరాటం

### గత నాలుగేళ్లు పొగాకు రైతులకు స్వర్ణయుగం: మాజీ సిఎం జగన్

**ఒంగోలు, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** పొగాకు రైతులకు గిట్టుబాటు గిట్టుబాటు ధర కల్పించే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని మాజీ ముఖ్యమంత్రి ఆ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పొగాకు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు వారు పొదిలిలోని పొగాకు వేలం కేంద్రానికి బుధవారం విచ్చేశారు. దీనికి ముందుగా పొగాకు రైతులు తోటి, వేలం కేంద్రం అధికారులతోటి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. మద్దతు ధర ఎందుకు రావడం లేదని విషయాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన రైతు సమస్యల గురించి మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైవి సుబ్బారెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, దరిశి ఎమ్మెల్యే >>2

## పొదిలిలో వైసిపి రాళ్లదాడి ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

### అలాంటి అరాచకాలను సహించబోమని హెచ్చరిక

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి :** రైతులకు పరామర్శపేరుతో ప్రకాశంజిల్లా పొదిలిలో వైఎస్సార్సీ అధ్యక్షుడు వైఎస్ జగన్... లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడంపై సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పర్యటనకు వెళ్లి ఈఅరాచకాలు ఏంటి? మహిళలపై, పోలీసులపై రాళ్లు వేస్తారా? దాడులకు పాల్పడిన వాళ్లపై ఆధారాలు సేకరించి.. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తాని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాట ధర విషయంలో పరామర్శ పేరుతో జగన్ చేసిన రాజకీయ యాత్రలో వైఎస్సార్సీ శ్రేణులు దాడులకు దిగడంపై సిఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతుల పరామర్శకు వెళితే జిల్లా వ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు? వెళ్లింది రైతుల కోసమా... దాడుల కోసమా? నా ప్రభుత్వంలో ఇలాంటి అరాచకాలకు తావులేదు. ప్రజా సమస్యల పేరుతో జనంలోకి వెళ్లి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే... దాన్ని అలసత్వంగా భావిస్తున్నారా? దుర్వినియోగం చేస్తారా? జగన్ పర్యటనలు చూస్తుంటే... తన ఉద్దేశం రైతుల సమస్యలు కాదు... అలజడి సృష్టించి ఉనికి చాటుకునే ప్రయత్నమే అని అర్థం అవుతుంది. రాజకీయ అజెండాతో చేసే ఇలాంటి పోకడలను అంగీకరించేది లేదు' అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్య ఉంటే నిరసనలు తెలపడానికి, పరామర్శకు వెళ్లడానికి అభ్యంతరం లేదు. ప్రభుత్వం ఎక్కడా అనుమతులు నిరాకరించడం లేదు.

అయితే ప్రతి పర్యటనలో వాళ్లు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉంది అని సిఎం అన్నారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి, రాళ్ల దాడి చేసి... పోలీసులతో పాటు, పలువురు గాయపడడానికి కారణం అయిన వారిపై చట్టపరమైన చర్యలకు ఆదేశించారు. వాళ్లు ఎక్కడికివెళ్లాలి అంటే అక్కడికివెళ్లేందుకు అనుమతి ఇస్తున్నాం. అలాఅని రాజకీయ ముసుగులో నేరాలుచేస్తాను అంటే మాత్రం సహించేది లేదు. ఇలాంటి విషయాల్లో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని సిఎం ఆదేశించారు. ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి కనీసం క్షమాపణచెప్పరా? 'జగన్ సొంత ఛానల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా నీచమైన వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు భగ్గుమన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించాయి. అయితే జగన్ మాత్రం ఇప్పటికీ వాటికి క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలాంటివాళ్లు నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా? ప్రజలు ఎలా అంగీక రిస్తారు? ఆడబిడ్డలు ఆవేదనతో నిరసన చేస్తే వారిపై దాడులు చేస్తారా?' అని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారతీ సిమెంట్స్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** భారతి సిమెంట్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దుకు ప్రభుత్వపరంగా రంగం సిద్ధమవుతున్నట్లు కీలక సమాచారం ఇప్పటికే ప్రభుత్వం ఆ దిశలో కార్యచరణ చేపట్టింది.. వేలం విధానంలో లీజులు పొందాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత దరఖాస్తులతో గత ఏడాది ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందుగా మొత్తం 744 ఎకరాల్లో రెండు సున్నపురాతి గనులను అప్పటి ప్రభుత్వం భారతి సిమెంట్‌కు కేటాయించింది. వీటిపై కేంద్ర గనులశాఖ వివరణ కోరడంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. న్యాయ విభాగం కూడా లీజుల రద్దుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో గనులశాఖపై నేడు సిఎం చంద్రబాబు నిర్వహించే సమీక్ష సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

కడప జిల్లాలోని కమలాపురం, ఎర్రగుంట్ల మండలాల్లో సున్నపురాయి గనులను రఘురామ్ సిమెంట్స్ సేకరించింది. తర్వాత వైఎస్ హయాంలో 2009లో రఘురామ్ సిమెంట్‌ను భారతి సిమెంట్ కార్పొరేషన్ కొనుగోలు చేసింది. రఘురామ్ పేరిట 744 ఎకరాల్లో ఉన్న రెండు సున్నపు రాయి లీజులు తమకు కేటాయించాలని దరఖాస్తు చేసుకుంది. ఆ సంస్థకు అప్పట్లో ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ మంజూరు చేసింది. ఎల్ఓఐ ఇచ్చాక అన్ని అనుమతులు తెచ్చుకుంటేనే లీజు మంజూరు చేస్తారు. అయితే ఆ కంపెనీ అనుమతులు పొందలేకపోయింది. 2015లో కేంద్రం ప్రధాన ఖనిజాల విషయంలో కీలక సవరణలు చేసింది. 2015 జనవరి నాటికి లిఓఐలు పొందిన లీజులకు రెండేళ్లలో అన్ని అనుమతులు తెచ్చుకోవాలని, లేకపోతే అవి రద్దవుతాయని స్పష్టం చేసింది. >>2

## మాజీ సిఎం జగన్‌కు మహిళల నిరసన సెగ 6లో

వార్త

స్నేహం నిదానంగా వికసించేది, నెమ్మదిగా వర్ధిల్లేది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల, త్యాగం చేసుకోవడం వల్ల విస్తరించేది.

-సిసిరో

# పంచాయతీలను పాడు పెట్టొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలక పెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీ ణ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామసర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తున్నారు. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నారు. అందుకే ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది వాస్తవం. ఇందుకు వారువీరు అనేదానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యంచేశారు, చేస్తున్నారని చెప్పక తప్పదు. చివరకు నిబంధనల మేరకు ఐదేళ్లకోసారి జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఏదో ఒక కారణాలతో వాయిదాల మీద వాయిదాలు వేస్తున్నారు. ఇంచార్జ్‌లతో స్థానిక సంస్థలను నడిపేందుకే మొగ్గుచూపిస్తున్నారు. మరొకపక్క గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండా వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకువచ్చారు. విద్యాకమిటీలు, ఆస్పత్రి కమిటీలు, నీటి సంఘాలు, వనరక్షణ సమతులు ఒక్కటేమిటి గ్రామాల్లో స్థానిక సంస్థల ప్రతినిధులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే గత ప్రభుత్వం వలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చింది. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండా పోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని, సమాజానికి ఏదోచేయాలని తపనతో ఎందరో యువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను నెరవేర్చుకునేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో కొందరు అధికారుల మాయాజాలంలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలా కాలం పట్టింది. అయితే తమ గ్రామ ప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని గ్రామాల్లో పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి, ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి,మరొక పక్క సమాజంలో తలవంచుకోలేక డజన్ మందికిపైగా సర్పంచులు తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఇప్పుడు తెలంగాణలో వారంతా మాజీలైపోయారు. గత యేడాది జనవరి 31తేదీతో వారి పదవీకాలం పూర్తయిపోయింది. గత యేడాది ఫిబ్రవరి నుంచి వారు మాజీ సర్పంచులే. ప్రత్యేక అధికారులను నియమించారు. ఆగమేఘాల మీద వారివద్ద నుంచి రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. అయితే బిల్లులు వస్తాయో రావో తెలియదు.వస్తే ఎప్పుడు వస్తాయోచెప్పేవారు లేరు. ఇప్పటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగానే ఉంది. మరొకపక్క ఎన్నికలు నిర్వహించనిదే కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థికసహాయం అందుకునే అవకాశం లేకుండాపోయింది. గ్రామాల్లో పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది.ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవ మర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు సుదీర్ఘచరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు గ్రామాల్లో గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలకుఆనాటి రాజరికపువ్యవస్థ ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. గాంధీమహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానికసంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు, పంచాయతీ వ్యవస్థలో చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు. రాను రాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచును సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చేసుకున్నా, ఎన్ని ప్రభుత్వాలు మారినా,ఎందరు నేతలు మారినా,అధికార వికేంద్రీకరణ మాత్రం ఆదినుంచి అధికారంలో ఉన్నపెద్దలు జాగ్రత్త పడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది వంటిది.అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికిమరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు కేకలుపెడుతున్న నాయకులకు, స్థానికసంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వ కపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులతో కాలం గడపడం ఏమాత్రం సమంజసం కాదు.

డబ్బు సంపాదనలో విజయం సాధించినంత మాత్రాన జీవితంలో నిజమైన విజయం సాధించినట్లు కాదు.



అరిస్టాటిల్

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

# ప్రజావాక్కు



### తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లల కోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనా వదిలేస్తున్నారు కొందరు. తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డలఉన్నతికి కారణమైన తండ్రి, రోడుపై, వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా, అనాథలా కాలం గడపాల్సివస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పుచేయరు.పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగా ఉంటే సమాజం సంతోషకరంగా మారుతుంది.కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### పోలీసుల నిఘా అవసరం

నేడు సామాజికమాధ్యమాల్లో వస్తున్నకొన్నికొన్ని పోస్టుల్ని చూస్తూంటే మనం మన భారతదేశంలోనే ఉన్నామా? అనే సందేహం కలుగుతోంది. ముఖ్యంగా, పెహల్గాంలో హిందూ పర్యాటకులపై పాక్ ఐ.ఎస్.ఐ., ఎల్.ఇ. టి.లు కలిసి చేసిన దారుణమారణహోమాన్ని సమర్థించేలా, తదుపరి భారతప్రభుత్వం పాకిస్థాన్ పై తీసుకుంటున్న చర్యల్నీ, సైన్యం సాగిస్తున్న ఉగ్రవాదుల నిర్మూలనసీ విమర్శించేలా కొందరు పెడుతున్న పోస్టులు చూస్తూంటే పై సందేహం కలుగుతోంది. మనదేశంలో మతం ముసుగులో తిష్టవేసుకుపోయిన పాక్‌అనుకూల శక్తుల ఉన్మాదానికి వాళ్ళ సాగిస్తున్న దేశద్రోహ కార్యకలాపాల కూ ఇవి నిలువెత్తు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. సానుభూతిపరులైన కొందరి వ్యాఖ్యల్ని ఉదాహరిస్తూవంటి పోస్టుల్ని చూస్తూంటే దేశంలో సామాజిక మాధ్యమాలపై పోలీస్ నిఘా అనేది ఉందా? లేదా?

- వీరుభొట్ల పేరయ్యశాస్త్రి, విజయవాడ

### అభివృద్ధికి దూరం చేయడం తగదు

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలందరిని సమానంగా చూడమని రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, గ్రామపంచాయతీ అధికారులను హెచ్చరించాలి. కక్షలు గత ప్రభుత్వం నాటిన చెట్లు,మొక్కలపై కూడా చూపిస్తున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తన, మన అనే భేదం లేకుండా ఆలోచించాలి.

- పి. మల్లికార్జున్, గద్వాల్ జిల్లా

### ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది.అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఉండడం వలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు.సెకండరీ టీచర్లు డైట్ కాలేజీ లెక్చరర్‌గా, ఉన్నతపాఠశాల హెడ్మాస్టర్లుగా ప్రమోషన్‌లో తమకు కొంత శాతం ఇవ్వాలని అప్పీల్‌చేశారు. డ్రిల్‌మాస్టర్లు కూడా ఏకంగా డిగ్రీకాలేజీల పీడీలుగా ప్రమోషన్లు ఇమ్మని అడుగుతున్నారు. ఎవరికి తోచిన అప్పీల్ వారు చేస్తున్నారు. ప్రమోషన్లు 70శాతం డైరెక్టర్ రిక్రూట్మెంట్ 30శాతం అనేది ఎప్పటినుండో ఉన్న నిబంధన. ప్రమోషన్లు ఇచ్చిన తర్వాతే డైరెక్టర్ రిక్రూట్మెంట్ చేయాలి.

-వి. భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

### వాగ్దానాలు చేయడం మానుకోవాలి

ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 1995 లో పదవీ విరమణ చేసిన వారికి 2014 నుండి కదలని వెయ్యి రూపాయల పెన్షన్ను మే నెల నుండి కేంద్ర ప్రభుత్వం పెంచేసిందని తప్పుడు వార్తలు గూగుల్ న్యూస్ నుండి ప్రతీరోజు ప్రధాని మోడి, ఫైనాన్స్ మినిష్టరు నిర్మలా సీతారామన్ గారి ఫోటోలతో వస్తున్నాయి. పెన్షను కూడా 3000, 7000, 7500, 8000, 9000 వరకు పెంచారని రకరకాల అవాస్తవ సమాచారాన్ని ప్రసారం చేస్తున్నది.ఇదంతా వట్టి బూటికమని ఈ పెన్షన్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వంతో నిత్యం సంప్రదిస్తున్న నేషనల్ ఏజిటేషన్ కమిటి నాయకులు విజ్ఞప్తులు చేస్తున్నారు. ఇటువంటి అబద్ధపు వార్తలను కేంద్రం నిషేధించలేకపోవడం ఏమిటో అర్థం కాదు.

-ఆర్. కృష్ణమూర్తి, హైదరాబాద్

### ఎన్ఐసిని అనుసంధించాలి

సెంట్రల్ గోవ్స్ హెల్త్ సిస్టమ్ లబ్ధిదారుల అన్ని ప్రయోజనాల కోసం ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌పై అమలు చేయబడుతోంది. చాలా రోజుల నుండి వ్యవస్థ ఎన్ఐసితో అనుసంధానించబడింది. రోగులకు చికిత్స చేసేటప్పుడు కొన్ని రోజులలో ఈ సమస్య ఉన్నప్పటికీ, ఇదిఎక్కువ కాలం అడ్డంకిని సృష్టించలేదు. ఇటీవల కొత్త సాఫ్ట్‌వేర్ బదులుగా ఎన్ఐసిని అనుసంధానించినట్లు కనిపిస్తుంది. లబ్ధిదారులు టోకెన్లను పొందలేకపోతున్నారు. దాని ఫాలోఅప్ పని ఆగిపోయింది.

-బొల్లోజు మేఘనధమ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# మద్దతు ధర పెంపుతో రైతు రాజు అయ్యేనా?

**కౌలు రైతులకు కేరళ రాష్ట్రం తరహాలో గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వ పథకాలను వారికి వర్తింపజేయడం, క్షేత్రస్థాయిలో పంటలు పండించే రైతులకు రైతు భరోసాను అందజేయడం, సమగ్రమైన విత్తన చట్టాన్ని రూపొందించి నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు అందించడం, ప్రైవేటు యాజమాన్యాలు అమ్మేటువంటి కల్తీ విత్తనాలను పకడ్బందీగా నిరోధించడం, సరసమైన ధరలకు సరిపడా ఎరువులను అందించడం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం రైతులకు రుణసౌకర్యం కల్పించి, సకాలంలో పండించిన పంటలను కొనుగోలు చేయడం లాంటి సౌకర్యాలు కల్పించినప్పుడే రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్నట్లు అవుతుంది. కానీ సమస్యలను తీర్చకుండా నూతనంగా కొత్తవి కల్పిస్తూ, రైతును రాజు చేస్తామనడం, రైతే దేశానికి వెన్నుముక అనిమాటలు చెప్పడం, ఆరుగాలం శ్రమించి మట్టి నుండి బువ్వను తీసే అమాయకపు రైతులను మోసం చేయడమే అవుతుంది. పంటలను పండించిన ఏఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడగలిగినప్పుడే రైతులను రాజులుగా చేసినట్టు అవుతుంది. ఆ రోజు కోసం వేచిచూద్దాం.**



తండా సదానందం

తొలకరితొంగి చూసింది. రైతన్నలు ఏరువాక సాగేసమయం ముంచుకొచ్చింది. కానీ రబీ సాగులో పండిన ధాన్యాన్ని కల్లాలలో పోసుకొని, కొనుగోలు కోసం,కాంట ఎప్పుడుపెడతారని కనులు కాయలు కాసేలా ఎదురు చూస్తూ, అకాల వర్షాలకు ధాన్యం కొట్టుకుపోతుంటే తడిసి ముద్దవుతూ రెక్కలు ముక్కలు చేసుకొని, అప్పుల పాలై పండించిన పంటను వరుణుడు వరద రూపంలో తీసుకెళుతుంటే అష్ట కష్టాలు పడుతూ కాపాడలేక తల్లడిల్లుతున్న రైతాంగం, ఆఫీసర్ల కాళ్లు పట్టుకొని బ్రతిమాలుతున్న దైన్యస్థితిలో రైతులు ఉండటం బాధాకరం.ఎద్దేడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం మనుగడ సాగించలేవంటారు పెద్దలు. రబీలో పండిన ధాన్యం కల్లాల నుండి ఖాళీకాకముందే ముందస్తుగా నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం, తొలకరి జల్లులు కురవడంతో ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాల్సిన రైతులు ఆందోళనతో అయోమయంలో ఉన్నారు. యాసంగి పంట కల్లాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయకుండా తాత్సరం చేయడం, ఏప్రిల్ నెలలో కురిసిన వర్షాలుముందస్తుగా ప్రవేశించిన వర్షాలు కూడా తోడవడంతో ధాన్యాన్ని అమ్మడానికి పెట్టిన రైతులకు కన్నీరే మిగిలింది. వరుసగా కురుస్తున్న వర్షాలతో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకోవడం ఇబ్బందిగా మారింది. తడిసిన ధాన్యం రంగు మారుతుంది, మొలకెత్తుతుంది. తడిసిన ధాన్యాన్ని కొంటున్నను తరుగు బాగా తీయడంతో తీవ్రనష్టం వాటిల్లుతుందని, అప్పు చేసి పంటను పండిస్తే పెట్టిన పెట్టుబడుల్లో పావు వంతు కూడా మిగలడం లేదు అంటూ రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. ఈసీజన్లో ఒక్కో రైతుకు ఎకరానికి 20వేల నుండి 25 వేల వరకు నష్టం వాటిల్లుతుందని దుఃఖిస్తున్నారు. ఇదిలా ఉండగా మూలిగే నక్కపై తాటి పండుపడ్డ చందంగా కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి మద్దతు ధరలను ప్రకటించింది. ఈ మద్దతు ధరలు వాస్తవ గణాంకాలను కప్పిపుచ్చి తప్పుదారి పట్టించేలా వ్యవసాయ రంగానికి, రైతాంగానికి ద్రోహం చేసేలా ఉన్నాయని నిపుణులు, రైతు సంఘాల వారు అభిప్రాయపడుతున్నారు. 14 పంటలలో9 పంటలకు కనీస మద్దతుధర అతి తక్కువగా నిర్ణయించారు. కేంద్ర మంత్రివర్గం ఆయా పంటల కనీస మద్దతు ధర కోసం 2.7 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపింది. జొన్నలకి క్వింటాలుకు రూ. 328. సజ్జలు క్వింటాలకు 150, రాగులు క్వింటాలకు రూ.596. మొక్కజొన్న క్వింటాల్కు రూ.175, కందిపప్పు క్వింటాల్కు రూ.450, పెసర్లకురూ. 86 రూపాయలు,మినుములు క్వింటాల్కు 400 ,వేరుశనగ క్వింటాలకు 480,పొద్దుతిరుగుడు క్వింటాల్కు 441,కుసుమలు క్వింటాలకు 579, పత్తి క్వింటాల్‌కు 589 పెంచినట్లు చెప్పారు. ప్రతిఏటా ప్రకటించే కనీస మద్దతు ధరలు శాస్త్రీయంగా లెక్కకట్టకుండా భిక్షం వేసినట్లు ఎంతో కొంత పెంచడం రైతుల పట్ల వ్యవసాయ రంగం పట్లపాలకుల అశ్రద్ధ స్పష్టంగా కనబడుతుంది. అత్యధికంగా పండించే వరి పంటకు అతితక్కువగా కేవలం 69రూపాయలు మాత్రమే పెంచడం హాస్యాస్పదం. వాస్తవానికి వరి పంట క్వింటాలుకు 3,135 రూపాయలుగా నిర్ణయించాల్సి ఉండగా, 2369 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. దీంతో



క్వింటాల్ ధాన్యానికి 766రూపాయలు నష్టపోవాల్సిందే. ఈ కనీస మద్దతు ధరలను 2004-06 మధ్యకాలంలో ఎమ్మెస్ స్వామినాథన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన జాతీయ రైతుల కమిషన్ సిఫారసుల మేరకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు ప్లస్ 50 శాతం(2+50శాతం) అదనంగా కలిపి నిర్ణయించాల్సి ఉంది.కానీ ఇంతవరకు ఏప్రభుత్వం కూడా ఈ సిఫారసుల ప్రకారం నిర్ణయించిన దాఖలాలు లేవు. వ్యవసాయ ఖర్చులు,ధరల కమిషన్( సిఏ సిపి) సిఫారసులను కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీస మద్దతు ధరను రైతులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించకుండా, అప్పుల పాలయ్యే విధంగా అతి తక్కువగా నిర్ణయించిన పాలక పెద్దలు రైతును రాజును చేస్తామనడం సత్య దూరమే. గత ఎన్నికలలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే కదా! రైతును రాజుని చేస్తామన్న ప్రభుత్వం అసలు రైతులకే ఏసరు పెట్టేలా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతన్నలు ఏడాదిపైగా ఉద్యమాలు చేపట్టి,700 మందికి పైగా రైతుల బలిదానంతో,వాటిని వెనక్కి తీసుకొని రైతులతో చర్చలు జరిపిన ప్రభుత్వంకనీస మద్దతు ధర చట్టం రూపొందిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంతవరకు అతిగతి కూడా లేదు. కనీసం మద్దతు ధరకు చట్టం చేయకపోగా సరిగ్గా లెక్కించకపోవడంతో రైతులు అప్పులఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రతి ఏటావేలాది మంది రైతులు పిట్టల్లా రాలిపోతుంటే వాటిని నిరోధించడానికి కనీస చర్యలు చేపట్టకపోవడం పాలకవర్గాల నిర్లక్ష్యపు ధోరణియే కారణం. ఖరీఫ్ సీజన్ కోసం వాతావరణ శాఖ అందించినసమాచారం మేరకు ప్రభుత్వాలు వ్యవసాయ ప్రణాళిక తయారు చేసు కుని దాని ప్రకారం రైతులను సన్నద్ధం చేయవలసి ఉంది. ఖరీఫ్ సాగుకు అనుకూలమైన పంటలను తెలియపరచి, వాటికి సంబంధించిన నాణ్యమైన మేలు రకం విత్తనాలు, సరిపడ ఎరువులు సమకూర్చుకొని సరసమైన ధరలకు రైతు లకు అందించాల్సిన తరుణం. పాలక పెద్దలు నాణ్యమైన మేలురకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎరువులు కూడా సక్రమంగా అందుతాయని ప్రచారం చేయడం జరు గుతుంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా కొనసా గుతుంది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరంకూడా విత్తనాల ఎరువుల పంపిణీ సక్రమంగా సకాలంలో అందే పరిస్థితులు లేవని రైతన్నలు అభిప్రాయపడుతున్నారు.పాల కులు మారినా, వ్యవసాయ రంగ సమస్యలు, రైతులకు అందాల్సిన సహాయ సహకారాల లో ఎటువంటి మార్పులు కనుచూపు మేరలో కనబడటం లేదు. రైతులఆత్మహత్యలు, ఆక్రందనలకు అడ్డు,అదుపు లేనే లేవు. ప్రతిరోజు ఏదో ఒక చోట రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు.వాటిని నిరోధించడానికి ఇచ్చిన హామీల మేరకు సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ చెల్లించడం, రైతు బీమా పంట బీమాలను సక్రమంగా నిర్వహించడం, గ్రామాల వారీగా కౌలు రైతులను కేరళ రాష్ట్రం తరహాలో గుర్తింపు కార్డులు అందజేసి ప్రభుత్వపథకాలను వారికి వర్తింపజేయడం, క్షేత్రస్థాయిలో పంటలు పండించే రైతులకు రైతు భరోసాను అందజేయడం, సమగ్రమైన విత్తన చట్టాన్ని రూపొందించి నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు అందించడం, ప్రైవేటు యాజమాన్యాలు అమ్మేటువంటి కల్తీ విత్తనాలను పకడ్బందీగా నిరోధించడం, సరసమైన ధరలకు సరిపడా ఎరువులను అందించడం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం రైతులకు రుణసౌకర్యం కల్పించి, సకాలంలోపండించిన పంటలను కొనుగోలు చేయడంలాంటి సౌకర్యాలు కల్పించినప్పుడే రైతుల సంక్షేమం గురించి పట్టించుకున్నట్లు అవుతుంది. కానీ సమస్యలను తీర్చకుండా నూతనంగా కొత్తవి కల్పిస్తూ, రైతును రాజు చేస్తామనడం, రైతే దేశానికి వెన్నుముక అనిమాటలు చెప్పడం అరుగాలం శ్రమించిమట్టినుండి బువ్వను తీసే అమాయకపు రైతులను మోసం చేయడమే అవుతుంది. పంటలను పండించిన ఏఒక్క రైతుకూడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడగలిగినప్పుడే రైతులను రాజులుగా చేసినట్టు అవుతుంది.ఆరోజు కోసం వేచిచూద్దాం. ●

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకుపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగిఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు.విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు,వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు, సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తులవల్ల వరదలు 30 శాతం, తుపానులు 21శాతం, కరవు 19శాతం,మహమ్మారి వ్యాధులు 15 శాతం,భూకంపాలు, సునామీలు 8శాతం, భూతాపాలు 4 శాతం,హిమపాతాలు 11శాతం,అగ్ని పర్వతాలు 1శాతం, కీటక దాడులు 1శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైన పాత్ర ఇవిపోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్ర పాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు,చిత్తడినేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పైకోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెను మార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా,నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు,ఒడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431రకాల విపత్తులు సంభవించాయి. వీటిద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటివరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ,దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధినష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తులవల్ల నష్టపోతున్నవారిసంఖ్య 211 మిలియన్లు. విపత్తులవల్ల భారత్‌లో ఏటా10బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం (8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు,వరదల్లో మృతిచెందే వారికిప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లోప్రత్యేకంగా పొందుపరచాల్సిన అవసరం ఉంది. నష్టంఅంచనాలో పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగ స్వాములను చేయాలి. ●

# రాజకీయ దురంధరుడు జలగం

గోపిశెట్టి వెంకటేశ్వరరావు


రాజకీయ రంగంలో గెలుపోటములు సమానంగా స్వీకరించిన జలగం వెంగళ రావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా భాసిల్లింది. సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టి వ్యాపార రంగంలో అడుగుపెట్టినా.. ఆపై జీవితమంతా రాజకీయ రణరంగంలోనే మనుగడ సాగించిన రణధీరుడు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానంతో కార్యకర్తల కష్టంతో, నాయకుల కృషితో, స్వీయ పాలనా వైదుష్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో చేపట్టిన చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నీటి ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాలనాతత్పరునిగా పేరొందారు. జలగం వెంగళరావు 27 వ వర్ధంతి సందర్భంగా వారి కృషి ,పట్టుదల, సేవా దృక్పథం నేటి తరానికి అందివ్వడమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. శ్రీకాకుళం జిల్లా రాజాం దగ్గర సోపేరులో 1922 మే 4వ తేదీన మాతామహుల ఇంట జలగం వెంగళరావు జన్మించారు. తండ్రి కృష్ణా జిల్లాలో జమీందారి ఉద్యోగం చేస్తుండేవారు. వెంగళరావుకు ఇద్దరు సోదరులు రామారావు కొండలరావులు. కాగా దామెర ప్రకాశమ్మ, కోటగిరి సత్యవతమ్మ, చెలికాని తాయారమ్మలు సోదరీమణులు. తండ్రి ఉద్యోగం చేస్తున్న కేసర పల్లిలో బాల్యం గడవడంతోపాటు (ప్రైమరీ విద్యను పూర్తి చేసి) ఆ తదుపరి గన్నవరం తాలూకా హైస్కూల్ నందు ఎస్ఎస్ఎల్సి వరకు చదివి ఉత్తీర్ణుల య్యారు. ఈ కాలంలోనే భావి జీవితానికి మంచి పునాదులు పడ్డాయి. బ్రిటీష్ వారితో తలపడి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకోవడం అంత తేలికైన పనికాదు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, టంగుటూరి ప్రకాశం పంతులు, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి నేతల పోరాటంలో దండుగా కదిలారు. తమ పై లాఠీలు నాట్యం చేస్తున్నా అదర లేదు. బెదర లేదు.'ఇంక్విలాబ్ జిందాబాద్' అనే నినాదం వెంగళరావును బాగా ఉద్యమంవైపు ఆకర్షించింది. ఆ సమయంలోనే కృష్ణా జిల్లా మాధవరానికి చెందిన వెలుగులేటి మాధవరావు కుమార్తె మంగాయమ్మతో పాణి గ్రహణం. ఈ వివాహ బంధమే



నేడు జలగం వెంగళరావు 27వ వర్ధంతి

వెంగళరావు జీవితాన్ని మలుపు తిప్పింది. మాధవరావుకు నాటి నైజాం రాష్ట్రంలోనే వరంగల్ జిల్లా మదిర తాలూకా చౌడవరం గ్రామంలో భూములు కలప వ్యాపారం ఉండేవి. ఈ విధంగా మామతో కలిసి నైజాం ప్రాంతానికి వచ్చి బయ్యన్నగూడెం గ్రామంలో భూములు కొనుగోలు చేసుకుని స్థిరపడి వ్యవ సాయం, వ్యాపారం చూస్తుండే వాడు. నాడు నైజాం ప్రభుత్వం అధికారులు,భూస్వాములు, పటేలులు, పట్వారీలు పెత్తనం కొనసాగుతూ ఉండేది.22 ఏళ్ల వయసులో స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లో పని చేశారు. జన సమీకరణలో ముందుండే వారు. గ్రామాలలో దౌర్జన్యాలు, పెట్టి చాకిరికి వ్యతిరేకంగా పనిచేస్తూ నాయకుడిగా రాణిస్తున్న తరుణంలో నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రద్దు చేసింది. 1930లో తెలంగాణా నాయ కులంతా ఆంధ్ర మహాసభ ద్వారా నిజాంకు వ్యతిరేకంగా పనిచేసేవారు. స్వాతంత్రోద్యమ కాలంలో ఉద్యమకారులపై నిరం కుశ చర్యలు మెండుగా ఉండేవి. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం మరికొన్ని సంస్థలు విముక్తికి కాలేదు. దివంగతులు బొమ్మకంటి సత్య నారాయణ,హయగ్రీవాచారి, మాడపాటి హనుమంత రావులు విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న సమయంలోనే జలగం వెంగళరావు తిరువూరు కేంద్రంగా చింతలపూడి వరకు కాంగ్రెస్ పార్టీని నిజాంకు వ్యతిరేకంగా నడిపించారు. 1948లో చింతలపూడి వద్ద కొంతమంది కార్యకర్తలతో జలగం దళంపై రజాకారు మూకలతో కలిసి పోరాడుతూ అంధ్రాప్రాంతంలోకి రాగానే ఆంధ్రా పోలీసులు అరెస్టు చేసారు .అనతి కాలంలోనే ఆంధ్రా, తెలంగాణా ,రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి తాగు, సాగు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో ముందడుగు వేసారు. బిబి నగర్, నడికుడి రైల్వే మార్గానికి రాయనపాడు వద్ద రైల్వే వ్యాగన్ల మరమ్మత్తుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయించిన ఘనత ఆయనదే. రాష్ట్రంలో వృథాగా నీటిని వినియోగంలోకి తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులను పెంచే లక్ష్యంగా నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలను ప్రపంచ బ్యాంకు సహాయంతో పూర్తి చేసారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరంగల్ అదిలాబాద్, నిజాంబాద్ జిల్లాలకు నీరందించే ఏర్పాటు చేసారు. నెల్లూరు జిల్లాలో పెన్నా నదిపై సోమశిల ప్రాజెక్టు ద్వారా నెల్లూరు జిల్లా ప్రజల అవసరాలు తీర్చారు. రాయలసీమకు తాగునీరు అందించడానికి కృష్ణా జలాలను మళ్లించారు. ఈ విధమైన మధ్య తరహా ప్రాజక్టులకు అంకురార్పణ గావించారు. కేంద్ర పరిశ్రమల మంత్రిగా 1986 అక్టోబరు 22న రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో చేరి సిమ్మెంటు, కాగితాల పరిశ్రమల, ఫార్మా సంస్థలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. జై ఆంధ్రా తెలంగాణా ఉద్యమాలతోపాటు నక్సలైటు ఉద్యమాలను అణచివేసిన ఖ్యాతి ఆయనకే దక్కింది. కేంద్రంలో జనతా పార్టీ అధికారంలోకి రాగానే వేడిన విమదలాలు కమీషను జలగం వెంగళరావును నిర్దోషిగా తేల్చగా పార్లమెంటులోనే ప్రకటించారు. ఖమ్మం జిల్లా నుండి రాజకీయాలు నడిపిన జలగం వెంగళరావు కుటుంబం ఆరు దశాబ్దాల పాటు కేంద్రంలో, రాష్ట్రంలో రాజకీయ రంగంలో గణుతికెక్కారు. 1984-89 ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు అందరూ ఏకమై జలగం వెంగళరావుకు వ్యతిరేకంగా పనిచేసారు. అయినా బహిరంగ సభల్లో జలగం మాట్లాడుతూ 'నాగార్జున సాగర్ నీళ్లలో నా నీడ కనపడద్దు, తినే పళ్ళెంలో వెంగళరావు బొమ్మ కనపడద్దు' అని ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు జలగం. జలగం వెంగళరావు నేటి తరం నాయకులకు ఆదర్శవంతుడు. 1999 జూన్ 12న హైదరాబాద్‌లో తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ●

# భర్తని నేనే హత్య చేయించా




## రఘువంశీ హత్యకేసు కీలకమలుపు

## నేరాన్ని అంగీకరించిన సోనమ్

## ప్రియునితో కలిసి కుట్రపన్నినట్లు వెల్లడి

**షిల్లాంగ్,జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇండోర్ వ్యాపారవేత్త రాజా రఘువంశీ హత్యకేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హనీమూన్ కోసం మేఘాలయకు వెళ్లిన భర్తను అతి కిరాతకంగా హత్య చేయించిన కేసులో భార్య సోనమ్ రఘువంశీ తన ప్రమేయాన్ని అంగీకరించిందని మేఘాలయ పోలీసులు బుధవారం వెల్లడించారు. రోజుల తరబడి సాగిన విచారణ అనంతరం ఈ హత్య వెనుక ఉన్న షాకింగ్ కుట్రను సోనమ్ బయటపెట్టినట్లు అధికారులు తెలిపారు. జూన్ 2న ఓ లోయలో రాజా రఘువంశీ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. ఇండోర్‌కు చెందిన వ్యాపారవేత్త రాజా రఘువంశీ, సోనమ్‌ల వివాహం మే 11న జరిగింది. పెళ్లయిన కొద్ది రోజులకే మే 23న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల దర్యాప్తు ప్రకారం సోనమ్ తన ప్రియుడు రాజ్ కుష్వాహా, మరో ముగ్గురు వ్యక్తులు ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్ కుర్మిలతో కలిసి ఈ హత్యకు పక్కా ప్లాన్ వేసింది.రాజ్ కుష్వాహానే ఈ హత్యకు ప్రధాన కుట్రదారుడని పోలీసులు భావిస్తున్నారు. రాజాను వివాహం చేసుకోవడానికి ముందే సోనమ్‌కు రాజ్ కుష్వాహాతో సంబంధం ఉందని, కుటుంబ సభ్యుల ఒత్తిడి కారణంగానే ఆమె రాజాను పెళ్లి చేసుకుందని విచారణలో తేలింది. మే 23న దంపతులిద్దరూ నాంగ్రియాట్‌లోని తమ హోటల్ నుంచి ఉదయాన్నే చెక్‌అవుట్‌చేసి, చిరపుంజిలో ట్రెక్కింగ్‌కు బయలుదేరారు. అయితే, రాజాకు తెలియకుండానే సోనమ్ సహచరులు కూడా సమీపంలోని ఓ హోమ్‌స్టే నుంచి అదే సమయంలో చెక్‌అవుట్ చేసి వారిని అనుసరించారు.

దాదాపు తొమ్మిది గంటల పాటు ఈ హత్యకు సంబంధించిన తతంగం నడిచిందని, చివరకు రాజా మృత దేహాన్ని ఓ లోతైనలోయలోకి విసిరేశారని పోలీ సులు తెలిపారు. ఘటనా స్థలంనుంచి కత్తి, రెయిన్‌కోట్, రక్తపు మరకలతో కూడిన దుస్తులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. డిజిటల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వాంగ్మూలాల సహాయంతో పోలీసులు ఈ కుట్రను ఛేదించగలిగారు. నిందితులందరూ సోనమ్ ఈ నేరానికి సూత్రధారి అని అంగీకరించినట్లు రాజా సోదరుడు వెల్లడించారు.

భారత్‌లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాల్లో ఒకటైన మేఘాలయలో హనీమూన్ ముసుగులో జరిగిన ఈ దారుణ హత్య వెనుక రహస్య సంబంధం, నమ్మక ద్రోహం వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. పోలీసులు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## అది ఇష్టంలేని పెళ్లి

### ఒత్తిడితో చేసుకున్నా..పరిస్థితి తీవ్రంగా ఉంటుందన్న సోనమ్

**ఇండోర్, జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒక ఘటనలో, హనీమూన్‌కు వెళ్లిన భర్తను అతని భార్యే ప్రియుడితోకలిసి దారుణంగా హత్య చేయించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. తనకు ఇష్టంలేని వ్యక్తితో వివాహం జరిపిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ముందే తన కుటుంబాన్ని హెచ్చరించిన సోనమ్, పెళ్లయిన కొన్నిరోజులకే భర్త రాజా రఘువంశీని మేఘాలయలో హతమార్చినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కేసులో సోనమ్‌తో పాటు ఆమె ప్రియుడు రాజ్ కుష్వాహా, మరో ముగ్గురు నిందితులుగా ఉన్నారు. ఇండోర్‌కు చెందిన 24 ఏళ్ల సోనమ్, 29 ఏళ్ల రాజా రఘువంశీకి మే 11న వివాహం జరిగింది. అయితే, సోనమ్ అంతకుముందే తమ కుటుంబ వ్యాపార సంస్థలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న రాజ్ కుష్వాహాతో ప్రేమలో ఉందని రాజా అన్న విపిన్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు. సోనమ్ తన తల్లికి రాజ్‌తో ఉన్న సంబంధం గురించి ముందే చెప్పిందని, రాజాను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని కూడా తెలిపిందని విపిన్ అన్నారు. అయితే, సోనమ్ తల్లి వారి సంబంధాన్ని వ్యతిరేకించి, తమ కులానికి చెందిన వ్యక్తినే వివాహం చేసుకోవాలని నచ్చజెప్పిందని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఒత్తిడికి తలొగ్గి రాజాను పెళ్లిచేసుకోవడానికి సోనమ్ అంగీకరించినప్పటికీ, తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించింది. ఆ వ్యక్తిని నేనేం చేస్తానో మీరే చూస్తారు. మీరందరూ పర్యవసానాలు అనుభవించాల్సి వస్తుంది అని ఆమె అన్నట్లు విపిన్ చెప్పారు.

### దిగ్విజయ్ సింగ్ సోదరుడు

## లక్ష్మణ్ సింగ్‌పై బహిష్కరణ వేటు



### పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడంతో చర్య తీసుకొన్న కాంగ్రెస్ అధిష్ఠానం

**న్యూఢిల్లీ, జూన్ 11:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్‌పై కాంగ్రెస్ పార్టీ కఠిన చర్యలు తీసుకుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆయన చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో లక్ష్మణ్ సింగ్‌ను పార్టీ నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. లక్ష్మణ్ సింగ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నేత. ఆయన ఐదు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, మూడు సార్లు శాసన సభ్యుడిగా సేవలందించారు. అయితే,గత కొంత కాలంగా ఆయన పార్టీ నాయకత్వంపై తరచూ విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఇటీవలే షోకాజ్ నోటీసు కూడా జారీ చేశారు. ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలన్న నిర్ణయాన్ని ఎఐసిసి క్రమశిక్షణా సంఘం తీసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ 24న పహల్గామ్ బాధితులకు నివాళులు అర్పించే కార్యక్రమంలో లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్రాలకు పరిపక్వత లేదు. వారి అపరిపక్వ వైఖరి వల్లే దేశం పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తోంది. రాబర్ట్ వాద్రా స్వయంగా రాహుల్ గాంధీ బావమరిది. ఒక వర్గాన్ని రోడ్లపై ప్రార్థనలు చేసుకోనివ్వకపోవడం వల్లే ఈ దాడి జరిగిందని అంటున్నారు. ఇలాంటి పిల్ల చేష్టలను ఎంతకాలం భరించాలి. రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. ఆయన మాట్లాడే ముందు ఆలోచించుకోవాలి. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఉగ్రవాదులతో కుమ్మక్కయ్యారని లక్ష్మణ్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం కార్యదర్శి తారిక్ అన్వర్ తీవ్రంగా స్పందించారు. లక్ష్మణ్ సింగ్‌కు నోటీసులు జారీ చేస్తూ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు పార్టీ సీనియర్ నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన అన్ని హద్దులు దాటారని అందులో స్పష్టంచేసారు.

## అమెరికా అధ్యక్షుడు సహా మంత్రులను కూడా మట్టుబెడతాం!

### అల్‌ఖైదా అరేబియన్ పెనిన్సులా చీఫ్ అల్ అవ్లాకీ వీడియో హెచ్చరికలు



**సనా(యెమెన్) ,జూన్ 11:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమారుస్తామంటూ అల్ ఖైదా అనుబంధ సంస్థ అరేబియన్ పెనిన్సులా హెచ్చరించింది.

ట్రంప్ తో పాటు ఎలాన్ మస్క్, అమెరికా మంత్రులనూ వదిలిపెట్టబోమని చెప్పింది. ఈ మేరకు అరేబియన్ పెనున్సులా చీఫ్ సాద్ బిన్ అతేఫ్ అల్ అవ్లాకీ ఓ వీడియో విడుదల చేశాడు.

గాజాలో ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ట్రంప్ సహా అతడి మంత్రులను, వైట్ హౌస్ సిబ్బందిని అంతమొందిస్తామని చెప్పాడు. ఈ ప్రతీకారం ప్రపంచంలోని ముస్లింలందరిదీనని అన్నాడు. ఏ దేశానికి చెందిన వారైనా, ఏ వర్గానికి చెందిన వారైనా సరే మహమ్మద్‌ను ప్రవక్తగా నమ్మే వారందరికీ ప్రతీకారం తీర్చుకోవాలంటూ పిలుపునిచ్చాడు.

ఈ సందర్భంగా ఒక్క అమెరికాలోనే 4.5 మిలియన్ల మంది ముస్లింలు ఉన్నారని సాద్ బిన్ గుర్తుచేశాడు. అల్‌ఖైదాలో అరేబియా పెనిన్సులా విభాగమే ప్రస్తుతం అత్యంత చురుగ్గా పనిచేస్తోంది. యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ ఉగ్రసంస్థ గతంలో ప్రమాదకర దాడులు నిర్వహించింది. బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా అవతరించింది.


2024 మార్చిలో అరేబియన్ పెనిన్సులా అధిపతిగా సాద్ బిన్ బాధ్యతలు చేపట్టాడు. సాద్ బిన్ తలపై అమెరికా ఇప్పటికే 6 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. గాజాలో పాలస్తీనా వాసులకు నిలువనీడ లేకుండా చేసినందుకు అమెరికా అధ్యక్షుడు, ఇతర మంత్రులపై భారీ స్థాయిలో ప్రతీకారం తీర్చుకోవాలని సాద్ బిన్ పిలుపునిచ్చాడు. అమెరికాలోని లక్ష్యాలపై దాడులు చేసేందుకు ఎలాంటి హద్దులు లేవని చెప్పాడు.

## ప్రధానిమోడీని కలవాలంటే ఆర్టీపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి

### సర్క్యులర్ జారీచేసిన పిఎంఒ అధికారులు

### రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు

### 7121 మందికి నిర్ధారణ, 74 మంది మృతి



**న్యూఢిల్లీ, జూన్ 11:** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ సూచించింది.

ముఖ్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సమావేశమయ్యే కేంద్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ముఖ్యమైన వ్యక్తులు తప్పనిసరిగా ఆర్టీపిసిఆర్ పరీక్ష చేయించుకోవాలని పిఎంఒ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా పిఎంఒ అధికారులు చేస్తున్నారని సమాచారం. దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం 7,121 యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 2,223 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో గుజరాత్ 1,223, ఢిల్లీ 757, పశ్చిమ బెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459 రాష్ట్రాలు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 72 యాక్టివ్ కేసులు ఉండగా, తెలంగాణలో 11 కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 229, తమిళనాడులో 204, రాజస్థాన్‌లో 138, హర్యానాలో 125, మధ్యప్రదేశ్‌లో 65, ఛత్తీస్‌గఢ్‌లో 48, బీహార్‌లో 47, ఒడిశాలో 41, సిక్కిం, పంజాబ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు ఉన్నాయి. పుదుచ్చేరి, ఝార్ఖండ్‌లలో చెరో 10, జమ్ము కశ్మీర్‌లో 9, అసోం, గోవాలలో 6 చొప్పున, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో 3 చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో 2, మణిపుర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## ఔను.. నిజమే.. నా వ్యాఖ్యలు హద్దులు దాటాయి!

### ట్రంప్‌పై తన వ్యాఖ్యలకు మస్క్ పశ్చాత్తాపం

**వాషింగ్టన్, జూన్ 11 :** ప్రముఖ బిలియనీర్, వ్యాపారవేత్త ఎలాన్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తాను చేసిన కొన్ని సోషల్ మీడియా పోస్టుల పట్ల విచారం వ్యక్తం చేశారు. ఇరువురి మధ్య ఆన్‌లైన్‌లో తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగిన కొద్ది రోజులకే మస్క్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గత వారం ట్రంప్‌పై తాను చేసిన వ్యాఖ్యలు హద్దు మీరాయని మస్క్ అంగీకరించారు. గత వారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి నేను చేసిన కొన్ని పోస్టుల పట్ల విచారిస్తున్నాను. అవి హద్దు మీరాయి" అని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. రోజుల తరబడి సాగిన బహిరంగ వాగ్వాదం తర్వాత ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంగా మస్క్ ప్రకటన ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదం ఓ ప్రధాన ప్రభుత్వ వ్యయ ప్రతిపాదన బిల్లుపై మస్క్ చేసిన విమర్శలతో ప్రారంభమైంది. ఈ విమర్శలు ఆన్‌లైన్‌లో వేగంగా వ్యాపించడంతో ట్రంప్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చింది. దీని తర్వాత మస్క్ వరుస పోస్టులు చేశారు. ముఖ్యంగా ట్రంప్‌ను జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌తో ముడిపెడుతూ చేసిన ఓ వివాదాస్పద పోస్ట్‌ను మస్క్ తొలగించారు. ప్రభుత్వ విధానాలు, వ్యయాలపై వీరిద్దరి మధ్య లోతైన విభేదాలు ఉన్నట్లు ఈ సంఘటన ప్రతిబింబించింది. కొత్త బిల్లు ఫెడరల్ లోటును మరింత తీవ్రతరం చేసి, దేశాన్ని రుణ సంక్షోభం వైపు నెట్టగలదని మస్క్ హెచ్చరించారు. అయితే, వాషింగ్టన్‌లో తన కుమారుడి పదవీకాలంలో ఒత్తిడి కారణంగానే ఇలా ప్రవర్తించారని ఆయన తండ్రి ఎరాల్ మస్క్ వ్యాఖ్యానించారు.

## బడ్జెట్‌లో రక్షణరంగ కేటాయింపులు పెంచేసిన పాకిస్థాన్

### ఆపరేషన్ సిందూర్ ఫలితంతో అనుభవం వచ్చిన పాక్

**ఇస్లామాబాద్,జూన్ 11 :** భారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్ర స్థాయిలో కొనసాగిస్తూ, అంతర్గతంగా భద్రతా వైఫల్యాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఏకంగా రక్షణ శాఖ బడ్జెట్‌ను ఒక్కసారిగా పెంచేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచుకున్నట్లు జాతీయ అసెంబ్లీలో ప్రకటించింది. ఈ మేరకు పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దపీట వేశారు. తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, రక్షణ రంగానికి 2.55 లక్షల కోట్ల పాకిస్థానీ రూపాయలు అంటే సుమారు 9 బిలియన్ డాలర్లు కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపులు 2.12 లక్షల కోట్ల రూపాయలు సుమారు7.44 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. భారత పాలిత కశ్మీర్‌లో 26 మంది హిందూ యాత్రికుల మృతికి కారణమైన ఉగ్రదాడి అనంతరం, రెండు అణ్వస్త్ర దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు చోటుచేసుకున్నాయి. మే ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఇంకా చల్లారలేదు. ఈ నేపథ్యంలో దేశ రక్షణకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ స్పష్టం చేశారు. అయితే, మొత్తం ప్రజా వ్యయాన్ని 7 శాతం తగ్గించి 17.57 లక్షల కోట్ల రూపాయలకు సుమారు 62 బిలియన్ డాలర్లకు పరిమితం చేసినప్పటికీ, రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. పర్యావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పాకిస్థాన్, విద్య, వ్యవసాయం, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్ట నివారణ చర్యల కంటే రక్షణ రంగానికే అధికనిధులు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వ్యయ పెంపునకుగల వ్యూహాత్మక కారణాలను వివరించారు. సాంప్రదాయ యుద్ధంలో భారత్‌ను ఓడించిన తర్వాత, ఇప్పుడు ఆర్థిక రంగంలో కూడా మనం వారిని అధిగమించాలి. కేవలం సైనికంగానే కాకుండా, ఆర్థికంగా కూడా పాకిస్థాన్ ముందుకు సాగాలి అని ఆయన వ్యాఖ్యానించారు. ఇటీవలి సంక్షోభాల సమయంలో, ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ ఘటనలో పాకిస్థాన్ సైనిక దళాల సన్నద్ధత, ప్రతిస్పందన సామర్థ్యంలోని లోపాలు బహిర్గతమయ్యాయని తీవ్ర విమర్శలు వచ్చాయి.

ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాన్ని పునరుద్ధరించుకోవడానికి, దేశీయంగా సాయుధ బలగాలపై విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ బడ్జెట్ పెంపు ఒక రక్షణ వ్యూహంగా కనిపిస్తోందని విశ్లేషకులు చెపుతున్నారు. అయితే, రక్షణ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయం మరింత భారం మోపుతుందని, కీలకమైన పౌర రంగాల నుంచి నిధులను పక్కదారి పట్టిస్తుందని వారు ఆరోపిస్తున్నారు.

## సోషల్‌మీడియాలో ఆర్సీబి అతివల్లే ఈ అనర్థం

### చిన్నస్వామిస్టేడియం తొక్కిసలాటపై హైకోర్టులో సర్కారు వాదన

**బెంగళూరు,జూన్ 11 :** ఐపీఎల్ విజేతగా నిలిచిన ఆర్సీబీ జట్టు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంవద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం ఆర్సీబీ యాజమాన్యం పైనా, బీసీసీఐ పైనా తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించింది. విజయోత్సవ కార్యక్రమానికి నిర్వాహకులు ఎలాంటి ముందస్తు అనుమతులు పొందలేదని, కేవలం సమాచారం మాత్రమే ఇచ్చారని ప్రభుత్వం కోర్టుకు నివేదించింది. అంతేకాకుండా, ఆర్సీబీ జట్టు తమ సామాజిక మాధ్యమ ఖాతాలద్వారా ఈవెంట్‌కు విపరీతమైన ప్రచారం కల్పించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుందని ప్రభుత్వం వాదించింది. ఈతొక్కిసలాట ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదుచేసి, ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసలేతో పాటు మరో ముగ్గురిని అరెస్టు చేసారని వివరించింది. తమ అరెస్టును సవాలు చేస్తూ వారు కర్ణాటకహైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి ధర్మాసనం ముందు కర్ణాటక ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి తమవాదనలు వినిపించారు. విజయోత్సవ ర్యాలీ నిర్వహణ కోసం వారు ముందుగా ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. కేవలం ప్రభుత్వానికి సమాచారం మాత్రమే అందించారు. జూన్ 3వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగడానికి కేవలం గంట ముందు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం నుంచి ఒక లేఖ అందింది. అందులో పరేడ్‌కు అనుమతి ఇవ్వాలన్న అభ్యర్థన ఏమీ లేదు. కేవలం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాత్రమే తెలిపారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని అడ్వొకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఈ విక్టరీ పరేడ్ గురించి ఆర్సీబీ జట్టు అర్ధరాత్రినుంచే సామాజికమాధ్యమాల్లో ప్రచారం చేసింది. టికెట్లు లేదా ప్రవేశానికి సంబంధించిన సరైన సమాచారం ఇవ్వకుండానే అభిమానులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చింది. దీని ఫలితంగానే సుమారు 3.5 లక్షల నుంచి 4 లక్షల మంది అభిమానులు స్టేడియం గేట్ల వద్దకు పోటెత్తారని ప్రభుత్వ తరఫు న్యాయవాది వివరించారు.మైదానం వద్ద భద్రత, గేట్ల నిర్వహణ, టికెట్ల జారీ వంటి అంశాలకు సంబంధించి ఆర్సీబీ మరియు బిసిసిఐమధ్య ఒప్పందం ఉంది. కాబట్టి, ఈ ఘటనకు బీసీసీఐ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈవెంట్ సమయంలో కనీస ఏర్పాట్లు కూడా సరిగా లేవు. సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని కర్ణాటక ప్రభుత్వం కోర్టులో ఆరోపించింది.

## అధినేతకు దండవేసి... చెంప పగులగొట్టిన కార్యకర్త!



**జౌన్‌పూర్(యూపి), జూన్ 11 :** ఉత్తరప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సుహెల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీ (ఎస్ఎస్‌పీ) జాతీయ అధ్యక్షుడు మహేంద్ర రాజ్‌భర్‌పై అదే పార్టీకి చెందిన ఓ కార్యకర్త బహిరంగ వేదిక పైనే దాడికి పాల్పడ్డాడు. తొలుత దండ వేసి సత్కరించిన కార్యకర్త కొద్దిసేపు ఆ నాయకుడిని ప్రశంసిస్తూ ప్రసంగించి ఆ మరుక్షణమే మహేంద్ర రాజ్‌భర్ చెంపపై పలుమార్లు కొట్టడం అక్కడున్న వారందరినీ దిగ్భ్రాంతికిగురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది. మహారాజా సుహెల్‌దేవ్ విజయ దినోత్సవం సందర్భంగా జలాల్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔశాపూర్ గ్రామంలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాజ్‌భర్ వర్గం అధికంగా ఉండే ముజఫరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సుహెల్‌దేవ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేసేందుకు ఈ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొరుగు జిల్లాకు చెందిన మహేంద్ర రాజ్‌భర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రసంగించేందుకు ఆయన వేదికపైకిరాగానే, బ్రిజేష్‌రాజ్‌భర్ అనేపార్టీకార్యకర్త ముందుగా ఆయనకు దండవేశాడు. ఆయన్ను పొగుడుతూనే మహేంద్ర రాజ్‌భర్ చెంపలపై కొట్టాడు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ దాడి అనంతరం మహేంద్ర రాజ్‌భర్ వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయి జలాల్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో బ్రిజేష్ రాజ్‌భర్‌పై ఫిర్యాదు చేశారు. దాడి వెనుక ఉత్తరప్రదేశ్ కేబినెట్ మంత్రి సుహెల్‌దేవ్, భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్‌పీ) అధ్యక్షుడు ఓం ప్రకాశ్ రాజ్‌భర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. బ్రిజేష్ నాలుగు, ఐదు రోజుల క్రితం ఓం ప్రకాశ్ రాజ్‌భర్‌ను కలిశాడు. ఆయన ఆదేశాలతోనే ఈ దాడి జరిగిందని మహేంద్ర రాజ్‌భర్ విలేకరులతో చెప్పారు. బ్రిజేష్ గతంలో తన పార్టీలో కార్యకర్తగా ఉండేవాడని, ప్రస్తుతం అతనికి ఎలాంటి పదవి లేదని, అతడిని ఎవరు కార్యక్రమానికి ఆహ్వానించారో కూడా తనకు తెలియదని తెలిపారు. పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలుగానీ, ఆర్థికపరమైన వివాదాలుగానీ లేవని ఆయన స్పష్టం చేశారు. గతంలో మహేంద్ర రాజ్‌భర్, ఓం ప్రకాశ్ రాజ్‌భర్‌కు చెందిన ఎస్‌బీఎస్‌పీలో జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.పార్టీ సిద్ధాంతాల నుంచి ఓం ప్రకాశ్ రాజ్‌భర్ వైదొలిగి, వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపిస్తూ 2022 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన సొంతంగా సుహెల్‌దేవ్ స్వాభిమాన్ పార్టీని స్థాపించారు. మహేంద్ర రాజ్‌భర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, వైరల్ అవుతున్న వీడియో ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు జలాల్‌పూర్ ఎస్‌హెచ్‌ఓ త్రివేణి సింగ్ తెలిపారు.

## ఏకాదశిరోజున బీర్లు దానంచేసిన ఏడుగురి అరెస్టు!


**జైపూర్,జూన్ 11:** రాజస్థాన్‌లో ఏడుగురు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు నడి రోడ్డుపై బీర్లు పంపిణీచేశారు. ఇటీవల ఏకాదశి రోజున జైపూర్ నగరంలోబాటసారులకు, బైక్‌పై వెళ్తున్న వాళ్లకు, ఆటోడ్రైవర్లకు బీరు పోసి తాగమన్నారు. హిందువులు పవిత్రంగా భావించే రోజున ఈ ఘటన జరిగింది. దీనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను పట్టుకున్నారు. ఇన్‌ఫ్లుయెన్సర్ లప్పూ సచిన్ అలియాస్ సచిన్ సింగ్.. బీరును గ్లాసులో పోసి పంచాడు. అతనితో పాటు మరో ఆరు మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఇదంతా వీడియో తీశారు. దీంతో పోలీసులు ఏడుగురు ఇన్‌ఫ్లుయెన్సర్లను అరెస్టు చేశారు. వాళ్లు ఇచ్చిన ఆల్కాహాల్ పార్టీపై అనేక మంది విస్మయం వ్యక్తం చేశారు. బీరు దానానికి చెందిన విషయాన్ని ఓ వ్యక్తి జైపూర్ పోలీసులకు తెలియజేశాడు. మతపరమైన మనోభావాలను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో వీడియోను తీయలేదని వాళ్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా ఫాలోవర్లను పెంచుకునేందుకు ఆ వీడియోను తీసినట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.37 నుండి 38/ఎటిఓ/2025-26 తేది: 09.06.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పి.ఐ.యు. డివిజన్, ఏలూరు జిల్లాలోని 15th FC గ్రాంట్‌లో మంజూరు కాబడిన 2 పనులకు అంచనా విలువ: రూ.16.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. ఇ-మార్కెట్‌లో టెండర్ డాక్యుమెంట్ల లభ్యత : 12.06.2025 నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్., పి.ఐ.యు డివిజన్, ఏలూరు.
DIPR.NO. 16671/CL/ADVT/1/1/2022-23 తేది: 11.06.2025

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# జిల్లాలో సురక్షితమైన తాగునీరు అందించాలి

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం జూన్ 11 ప్రభాతవార్త :** త్రాగునీరు, పన్ను వసూళ్లు, శానిటేషన్, అనుమతులు లేని లేఅవుట్లలో నిర్మాణాలు, తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం కలెక్టర్వీ నాగరాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కాలువలకు నీరు విడుదల అయినందున మంచినీటి చెరువులలో నీరు నింపుకొని సురక్షతమైన త్రాగునీరును ప్రజలకు సరఫరా చేయాలన్నారు. ముందుగా ట్యాంకులు, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు ఏమైనా ఉంటే వెంటనే రిపేర్లు పూర్తి చేయాలన్నారు. తాగునీరు కలుషితం అయితే డయేరియా ప్రభలే అవకాశం ఉందని కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఎక్కడైనా సమస్య ఉంటే ట్యాంకుల ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 2025 -26 సంవత్సరానికి ఆన్లైన్ ద్వారా పన్ను వసూళ్లను సత్వరమే ప్రారంభించాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం మాత్రమే కాకుండా నిరంతరం పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వర్మీ కంపోస్ట్ తయారీ షెడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి నూటికి నూరు శాతం పనిచేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో అనుమతులు లేకుండా అనధికార లేఅవుట్లు వేసి నిర్మాణాలు చేపడుతున్నారని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు మార్జిన్లు, కాలవ గట్లు ఆక్రమించుకొని చిన్న, చిన్న టెంపుల్స్ నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోకుండా ఉన్న అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అక్రమణాల తొలగింపు సందర్భంలో కొంతమంది కోర్టుకు వెళ్తున్నారని, కోర్టు ఆర్డర్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాన్ఫరెన్స్ లో గ్రామ, వార్డు సచివాలయ అధికారి మరియు ఇన్చార్జి డిపిఓ వై.దోసి రెడ్డి, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, డి ఎల్ పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# కర్షకుల పండుగ ఏరువాక పౌర్ణమి..

## - మంత్రి పార్థసారథి





**చాట్రాయి, జూన్ 11, ప్రభాతవార్త :** వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిచ్చే క్రమంలో జిల్లాలో రూ. 3.05 కోట్లతో 875 మంది రైతులకు వ్యవసాయ అధునిక పరికరాలు అందించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బుధవారం చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామంలో నాగలితో పొలం దున్ని ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా పుడమి తల్లిని పూజించి వ్యవసాయ పనులు ప్రారంభించే ఈ శుభదినం ఏడాది పొడవునా అన్నదాతలకు సిరులు పండేలా చేయాలని ఆకాంక్షిస్తూ రైతన్నలందరికీ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగులో యాంత్రీకరణ ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులకు అవసరమైన యంత్రపరికరాలు, డ్రోన్లు అందించడం జరుగుతున్నదన్నారు. ఏలూరు జిల్లాలో ఇంతవరకు 40మంది రైతు గ్రూపులకు సంబంధించి రూ. 3.2 కోట్ల విలువైన డ్రోన్ల ను అందించగా నూజివీడు నియోజకవర్గంలో 4గురు రైతు గ్రూపులకు రూ. 32 లక్షల విలువైన డ్రోన్ల ను అందించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నూజివీడు నియోజక వర్గంలో సుమారు 150 మంది రైతులకు సుమారు రూ. 70 లక్షలు విలువైన ఆధునిక యంత్రపరికరాలు అందించామన్నారు. వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేయడంలో భాగంగా ఈనెల 20 వతేదీన రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ రైతులకు మేలుచేసే కార్యక్రమంలో మాత్రం ఎటువంటి రాజీపడేది లేదన్నారు. గత ప్రభుత్వం రైతు సంక్షేమం పై మాటలకే పరిమితమైన దని, చేతల్లో శున్యం అన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన రూ. 1640 కోట్ల ను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్ లో ధాన్యం పండించిన రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడంతోపాటు ధాన్యం అందించిన రైతులకు 24 గంటల లోపులోనే సొమ్ము వారి ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. వ్యవసాయంతోపాటు అనుబంధరంగాలైన ఉధ్యానవనం, ఆక్వారైతులను కూడా ఆధుకునే క్రమంలో స్ప్రింకర్లు, డ్రిప్ ఇరిగేషన్ పథకాలను 50 నుండి 90 శాతం సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. జిల్లాలో కో కో రైతల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పి-4 పాలసీ..

## రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ఏలూరు,జూన్ 11ప్రభాతవార్త :** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమానికి వన్నెతెచ్చే విధంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిలుస్తారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం దుగ్గిరాలలో పి-4 విధానం కింద దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభిల తో కలిసి దెందులూరుకు చెందిన పంది శ్రీను జీవనోపాధికి 100 గొర్రెలను మంత్రి అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రం అగ్రస్థానంలో ఉండాలనే లక్ష్యంతో రూపొందించిన పి-4 విధానం పేదరికంలో ఉన్న ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపరచేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ దిశగా దెందులూరు నియోజకవర్గంలో స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పంది శ్రీను అనే వ్యక్తికి 100 గొర్రెలు అందజేసి వాటిని ఒక సంవత్సరంపాటు పెంచుకోవడం ద్వారా వాటి ద్వారా కలిగే సంతానాన్ని అతను ఉంచుకుని ఆతర్వాత తిరిగి ఆ 100 గొర్రెలను అందజేస్తే వాటిని మరో కుటుంబానికి అందించి వారి జీవన స్థితిని మెరుగుపరచేందుకు ఎమ్మెల్యే ప్రభాకర్ ఆలోచన ఆదర్శనీయమని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో 500 జీవాలు పంది శ్రీను కలిగివుండి కొన్ని కారణాలవల్ల నష్టపోయాడన్నారు. ఈ దృష్ట్యా వారి జీవనానికి దోహదపడేందుకు సంవత్సర కాలంపాటు 100 గొర్రెలను పెంచుకొని తద్వారా ఉత్పతయ్యే గొర్రెపిల్లలను అతను పెంచుకని, ముందు ఇచ్చిన గొర్రెలను తిరిగి ఇచ్చే ఒప్పందాన్ని అమలు చేస్తున్నామన్నారు. తద్వారా వాటిని తిరిగి ఇతరులకు ఇవ్వాలనే ఆలోచన ఉందన్నారు. ఈ గొర్రెలన్నిటికి ఇన్సూరెన్స్ చేయించి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కె. పట్టాభి మాట్లాడుతూ స్థానికి భాగస్వామ్యం, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా చూచుకోవడానికి, పేదరికం నిర్మూలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పి-4 కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే సరైన నిర్వచనంతో కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు.

# ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రి

- సేవలు మరింత వేగవంతంగా...
- ఓపి పేషెంట్స్ పెరిగేలా చర్యలు..
- నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



**నరసాపురం ప్రభాతవార్త :** నరసాపురం ప్రభుత్వాసుపత్రిలో ఇప్పటికే పలు సేవలను విస్తృతంగా పెంచామని రానున్న రోజుల్లో మరింతగా ప్రతి ఒక్కరికి అందుబాటులో గవర్న మెంట్ ఆసుపత్రి సేవలు అందే విధంగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని తీర ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో మంచి సేవలు అందుతున్నాయని తృప్తిని కలిగించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం ఏరియా హాస్పిటల్ లో నూతనముగా హాస్పిటల్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. దీనికి గౌరవ అధ్యక్షులుగా నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ హాస్పిటల్ కమిటీ చైర్మన్ గా నియమించబడ్డారు. హాస్పటల్ కమిటీ సభ్యులుగా మాదంశెట్టి కోటేశ్వరరావు పోలిశెట్టి పుష్ప నలిని ఎనుముల సతీష్ ఎస్ వెంకటేశ్వర్లు కే వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎండి షరీఫ్ తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇన్చార్జి పుత్తూరి రామరాజు ,మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య ,డి ఇ శ్రీనివాసరెడ్డి పాల్గొని హాస్పిటల్ కి సంబంధించి ప్రతి విషయంలో హాస్పటల్లో ఇబ్బందులు లేకుండా చేస్తామని



హాస్పిటల్ అభివృద్ధి విషయంలో ఎప్పుడూ అండగా ఉంటానని అన్నా రు . హాస్పిటల్ ఓపి పెంచాలని ఎమ్మెల్యే నాయకర్ సూచించారు డాక్టర్ సుప్రియ సూచించారు. జిల్లా అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు ఆకన చంద్రశేఖర్ వలవల నాని కోల్లు పెద్దిరాజు బందెల రవీంద్ర జక్కం శ్రీమన్నారాయణ గంట కృష్ణ అంబటి అరుణ వలవల సావిత్రి తోట అరుణ మరియు నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పల్లె పల్లెకు-మన పితాని కార్యక్రమం

**పెనుమంట్ర, (పెనుగొండ), జూన్-11, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ నేడు పెనుగొండ మండలంలో జరిగే "పల్లె పల్లెకు-మన పితాని" మరియు ఇతర కార్యక్రమములో పాల్గొంటారని పితాని కార్యాలయం బుధవారం తెలిపింది. మండలంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం మరియు డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రలో భాగంగా 8:00 గం.లకు వడలి గ్రామంలో హై స్కూల్ వద్ద విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ మరియు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వడలి గ్రామం నుండి రామన్నపాలెం గ్రామం వరకు 08:30 నిమిషాలకు నిర్వహించు బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొనున్నారు. రామన్నపాలెం గ్రామంలో 09:00 గంటల నుండి 11:00 వరకు జరుగు "పల్లె పల్లెకు..మన పితాని" కార్యక్రమంలో భాగంగా పంచాయతీ వద్ద మండల స్థాయి అధికారుల బృందం మరియు ప్రజలతో ముఖాముఖి చర్చా కార్యక్రమంలో పాల్గొనున్నారు. గ్రామంలో 11:00 గంటల నుండి 12:00 వరకు జరుగు కూటమి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం" కు హాజరుకానున్నారు.పోడూరు మండలం తూర్పు పాలెం గ్రామం నందు యూపీ స్కూల్ ను జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గా ప్రమోట్ చేస్తున్న సందర్భంగా 01:00 గంటలకు నూతన జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్నారు. కావున తెలుగుదేశం, జనసేన,బిజెపి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,ముఖ్య నాయకులు హాజరుకావాలని పితాని కార్యాలయం తెలిపింది.




# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త :** చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ను చింతలపూడిలోని ఆయన కార్యాలయంలో బుధువారం ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.నాగ చిన్నరావు,సంయుక్త కార్యదర్శి ఏ.రవి, కె.రజినీకాంత్ సంజయ్, బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబానికి అండగా ఉంటాం - రాష్ట్ర మంత్రి పార్థసారధి

**చాట్రాయి ,జూన్ 11, ప్రభాతవార్త:** నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం,చాట్రాయి గ్రామానికి చెందిన పి.హారిక ప్రమాదం జరగగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉండగా కుటుంబానికి లక్ష ఎల్.ఓ.సి.పత్రాన్ని మంత్రి బుధవారం అందజేశారు. పి. హారిక కుటుంబ సభ్యులు ఆర్థికంగా బాధ పడుతున్నామని,విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకురాగా స్పందించిన మంత్రి మెరుగైన చికిత్స నిమిత్తం



ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్,ఓ,సిని మంజూరు చేయించారు. కష్టాలలో ఉన్న తమ కుటుంబానికి అండగా నిలిచిన మంత్రికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

**ఆగిరిపల్లి జూన్ 11 ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఆగిరిపల్లి ఎస్సై కే శుభశేకర్ వాహనదారులకు సూచించారు. బుధవారం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, సక్రమమైన పత్రములతో వాహనాలు నడపాలని అన్నారు. హెల్మెట్ ధరించకుండా పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# దోమల నిర్మూలన కార్యక్రమం నిర్వహణ

**మొగల్తూరు జూన్ 11 (ప్రభాతవార్త):** ఎస్సీ గర్ల్స్ హాస్టల్స్, బీసీ బాయ్స్ హాస్టల్స్, ముత్యాలపల్లి గర్ల్స్ హాస్టల్స్, పాతపాడు గర్ల్స్ హాస్టల్స్, మొగల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి, నరసాపురం సబ్ యూనిట్, మలేరియా అధికారుల ఆధ్వర్యంలో, బుధవారం ప్రభుత్వ బీసీ బాలికల, వసతి గృహము, పాతపాడు గ్రామమునందు, వేసవికాలం సెలవులు ముగించుకుని, సంక్షేమ హాస్టల్స్ పునః ప్రారంభించే ముందు, మల్లాథీన్ ద్రవణాన్ని స్ప్రే చేసే కార్యక్రమం, నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్, బాలచంద్రుడు, ఎం పి హెచ్ ఎస్ బి శ్రీనివాస్, వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు



# గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ లో నేడు మెగా జాబ్ మేళా

**భీమవరం జూన్ 11ప్రభాతవార్త :** స్థానిక యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (స్కిల్ డెవలప్మెంట్ ) మరియు నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్ సి ఎస్) ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఐ.టి.ఐ కళాశాల భీమవరం (ఉండి) నందు ఈ నెల 12న మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. లోకమాన్ తెలిపారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో అమరరాజా గ్రూప్, సంధ్య మెరైన్, సూర్యామిత్ర, వర్క్ ఎక్స్,ఎయిర్ టెల్ పేమెంట్ బ్యాంకు, దేవి సీఫుడ్స్,యూ నో ఫీడ్స్, కోల్గేట్, అపోలో టైర్స్ మొదలైన ప్రముఖ కంపెనీలతో పాటు మరికొన్ని ఇతర కంపెనీలలో, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్,సూపర్వైజర్, మెషిన్ ఆపరేటర్, మొదలైన ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుంది. వివిధ కంపెనీలలో మొత్తం 500 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని కావున 18-35 సంవత్సరాల వయస్సు కల్గిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులని కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని,నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షితున్నాం.ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. లింక్ //హెచ్ టీ టీ://నైపుణ్యం.ఏపీ.గవర్నమెంట్.ఇన్ శ్రీనివాస్-9492885556,రాధిక-9441841622.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి,,

## ఏఎంసీ చైర్మన్ కోడి





పెనుమంట్ర (పోడూరు) జూన్-11, ప్రభాతవార్త: రైతాంగ సమస్యలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకొల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. బుధవారం పోడూరు మండలం వద్దిపర్రు గ్రామంలోని నక్కల కాలువ వెంబడి మురికి కాలువ రోడ్ రూ. 37.00 లక్షలు గ్రాంట్ తో నిర్మించిన గ్రావెల్ రోడ్ ను కూటమి నాయకులు తో సైకిల్ యాత్ర చేసి పరిశీలించారు. ఈ రోడ్ సుమారు రెండు కిలోమీటర్లు లోపు ఉంటుంది అని అయన అన్నారు. కూటమి హయాంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యం రహదారులు అభివృద్ధి కి కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీ చైర్మన్ పెనుమత్స రామభద్ర రాజు, సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర, ఎంపీటీసీ విప్పర్తి శారద, శీలం కుమార్ స్వామి, శీలం మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నూకాలమ్మ అమ్మవారి ఆల యంలో చండీ హెూమం

**జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త:** స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో బుధవారం 76వ చండీ హెూమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన చండీ హెూమం ద్వారా ఈ సంవత్సరం మంచి వర్షాలతో పాడిపంటలతో ప్రజలు సౌఖ్యంగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ నూతన సభ్యులు,పెద్ద ఎత్తున హాజరై విశేష సేవలు అందించారు. చండీ హెూమం ఉభయదారులుగా మద్దల మోహన నవ్యశ్రీ (దొండపూడి),వంకాయల సూర్యనారాయణ,విజయేశ్వరి (తాడేపల్లిగూడెం),రావి రాఘవ కుమార్,భవాని దంపతులు, రంగరాజు దంపతులు పాల్గొన్నారు. వీరిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ఆలయ కమిటీ అధ్యక్షులు రొంగల నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు తిప్పాభట్ల రామకృష్ణ,పోలుపర్తి రాము,పి.వి. కృష్ణారావు,గాలి నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



# అమరావతి మహిళలకు మద్దతు తెలుపుతూ ర్యాలీ

## దోషులను కఠినంగా శిక్షించాలి




నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం పట్టణ శివాలయం సెంటర్ ( గాంధీ విగ్రహం ) దగ్గర నుండి బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ సెంటర్ వరకు పార్టీలకు అతీతంగా నరసాపురం నియోజకవర్గం లో కూటమి నాయకులు ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ , అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్) సభ్యులు మహమ్మద్ అహ్మద్ .షరీఫ్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు , ఆధ్వర్యంలో ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు వలవల నాని ఆకన చంద్రశేఖర్ బందెల రవీంద్ర మైల వసంతరావు కొల్లాటి గోపికృష్ణ వాతాడి కనకరాజు రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమైక్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్, మాజీ ఏఎంసి చైర్మెన్



కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, పోలిసెట్ నాని అంబటి అరుణ తోట అరుణ కొప్పర కృష్ణవేణి గుమ్మడి కృష్ణమూర్తి పోలిశెట్టి సాంబ గంటా కృష్ణ మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), శంకు భాస్కర్ నాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా శిరిగినీడి రాజ్యలక్ష్మి, నరసాపురం పట్టణ అధ్యక్షురాలు కొలచన శ్రీ పద్మా, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శశిదేవ బొర్రా చిన్నాయమ్మ, నరసాపురం మండల అధ్యక్షురాలు నేదునూరి సావేత్రి, బస్వాని నాగమణి, చెల్లబోయిన కనకదుర్గా, షేక్ యూనిస్ బేగం, మంగతాయారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు కార్యకర్తలు పట్టణ, మండల,గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అత్తిలి కళాశాలలో ప్రాథమిక తరగతులు ప్రారంభం



అత్తిలి – జూన్ 11 ( ప్రభాత వార్త ): అత్తిలి ఎస్ వి ఎస్ ఎస్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలను తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి మాట్లాడుతూ ఇప్పటివరకు కళాశాలగా చుట్టుపక్క గ్రామాల వారికీ విద్యను అందిస్తూ గుర్తింపు పొందిన కళాశాల యాజమాన్యం వారు ఇంగ్లీష్ మీడియం లో కేగి నుండి 7 వ తరగతి వరకు తరగతులను ప్రారంభించటం అభినందనీయమన్నారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఉండటంతో పటు శిక్షణ పొందిన సిబ్బంది ఉండటం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఉన్నత పాఠశాలగా వర్గోన్నతి చెందాలని ఆకాంక్షించారు .కార్యక్రమం లో కళాశాల కమిటీ చైర్మన్ దాసం గోవిందరావు , కార్యదర్శి మద్దాల వెంకటేశ్వర రావు అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్ మాజీ ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ , జెడ్పి కోప్ట్ సభ్యుడు హబిబుద్దీన్ కూరెళ్ల ఉమామహేశ్వర రావు , అన్నెం విశ్వ ప్రభు , మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు , కేటా సత్యనారాయణ , నీటి పంపిణి కమిటీ చైర్మన్ నల్లూరి సురేష్ , పోలిశెట్టి రంగా రావు ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , ప్రిన్సిపాల్ పమ్మి రామ శర్మ , దివి రమణారావు షబానా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా మౌలిక సదుపాయాలు : ఎమ్మెల్యే ఆరిమిల్లి

అత్తిలి – జూన్ 11 ( ప్రభాత వార్త ): ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధ కృష్ణ తెలిపారు. అత్తిలి మండలం మంచిలి గ్రామం లో 12.5 లక్షల తో నిర్మించిన సిసి రోడ్ ను ఎమ్మెల్యే రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో 12.5 కోట్ల తో సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెతలి లో 10 లక్షల తో నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించినట్లు తెలిపారు. 2014 నుండి 2019 వరకు నియోజక వర్గంలో అభివృద్ధి పనులు వేగం గా జరిగినట్లు తెలిపారు. జలజీవం మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కుటమి ప్రభుత్వం గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి కి పాటుపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమం లో అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , ఉపాధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు , మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ, ఆల్తి సత్యనారాయణ ,సర్పంచ్ రామయ్య , టీడీపీ నాయకులు శిరగాని నాగేశ్వరరావు , శీతల శ్రీనివాస్ , కలిగితి దయానంద మూర్తి, మాజీ జెడ్పిటిసి మేడపాటి కృష్ణ కుమారి , మెంతు రాజకుమార్ ,మండల టీడీపీ అధ్యక్షుడు ఆ నా ల ఆదినారాయణ ,ఎంపిడిఓ పి శ్యామ్యూల్ , తహసీల్దార్ దశిక వంశి , విస్తరణాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 63 పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు

చాట్రాయి, జూన్ 11, ప్రభాతవార్త చాట్రాయి మండలంలోని 63 పాఠశాలలకు పాఠ్యపుస్తకములు మరియు నోట్ బుక్స్ బాగ్స్ పంపిణీ కోసం ప్రస్తుత విద్యా సంవత్సరమునకు గాను ప్రభుత్వం సరఫరా చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారి చెప్పారు. మండలంలోని 63 పాఠశాలలకు పాఠ్యపుస్తకములు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుంది మండలంలో అన్ని పాఠశాలల్లో 2610 మంది విద్యార్థులకు గాను పాఠ్యపుస్తకములు 12743,నోటు పుస్తకములు 14,500 మరియు బ్యాగ్స్ స్కూల్ పాయింట్స్ కు మండల కేంద్రం నుండి పంపిణీ జరిగిందన్నారు. ఇంకనూ యూనిఫామ్ షూ మండల కేంద్రానికి రావాల్సి ఉన్నది వచ్చిన వెంటనే వాటిని పాఠశాలలకు తరలిస్తామని ఆయన తెలియజేశారు.మండలంలోని పాఠశాలలకు పిడిఎస్ ద్వారా ఎంఎల్ఎస్ పాయింట్ ధర్మాజీగూడెం నుండి సరఫరా చేసినటువంటి సన్నబియ్యము చాట్రాయి మండల విద్యాశాఖ



అధికారి వి యస్ వి బ్రహ్మాచారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాట్రాయి నందు తనిఖీ చేయడం జరిగినది మండలంలోని 63 పాఠశాలలకు గాను బియ్యము 5325 కిలోలు రాగి పిండి 124 కిలోలు బెల్లం 125 కిలోలు పంపిణీ జరిగిందని ఆయన తెలియజేశారు.

# శ్రీరామచంద్ర విద్యా సంస్థల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెంలోని శ్రీ రామచంద్ర విద్యాసంస్థల విద్యార్థులు గుడిమెట్ల సంతోషి (ఇంటర్మీడియట్), మధ్యాహ్నపు మౌనిక ప్రసన్న (పదవ తరగతి) షైనింగ్ స్టార్ ప్రతిభ అవార్డు 2025 గెలుచుకున్నారు. ఏలూరులో సోమవారం జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , ఎస్ పి శివ కిషోర్ చేతులు మీదుగా షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులను విద్యార్థులు స్వీకరించారు. ఈ విజయానికి విద్యార్థుల ప్రతిభకి సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు,ఉపాధ్యాయులకు యాజమాన్యం బుధవారం అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాంటెండెంట్ వి.వి. ఎస్ జగదీష్ కుమార్,సీఎఓ ఉమా, అకాడమిక్ ఇంచార్జ్ లు రాధిక, జి.బి.ఆర్ ప్రసాద్, హిమబిందు



సూర్య కుమారిలు పాల్గొని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా షైనింగ్ స్టార్ అవార్డులు అందుకున్న విద్యార్థులు మాట్లాడుతూ తమ విజయానికి బాటలు వేసిన అధ్యాపకులు, ఉపా ధ్యాయులు,విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# షైనింగ్ స్టార్స్ కు ఎమ్మెల్యే చిర్రి నగదు బహుమతి

జీలుగుమిల్లి, జూన్–11, ప్రభాతవార్త: మండలానిమండలంలో 10వ తరగతిలో ప్రతిభను కనబరిచి షైనింగ్ స్టార్ విద్యార్థులకు అవార్డులను మంగళవారం ఏలూరు లోని జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న విద్యార్థులను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బర్రింకలపాడు అయన క్యాంపు కార్యాలయంలో అభినంధించి శుభాకంక్షాలు తెలిపారు. వారికి ఉన్నత చదువులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అయన అందిస్తానన్నారు. షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న జీ లుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలపర్తి సాయి పవన్ కుమార్, దూదేకుల సమీరా, పావురల హేమ సాయి లక్ష్మికి,



కామయ్యపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మొడియం కార్తీక్,మడకం వారి గూడెం జి. టి. డబ్ల్యూ. ఏ. హెచ్.ఎస్, చిట్ల భువన విద్యశ్రీ, దర్భ గూడెం ఎస్టీఎస్ పీటర్, అండ్ పౌల్ విద్యార్థులకు ఎమ్మెల్యే రూ.10.00 వేలు చొప్పున మనీ ప్రైజ్ చెక్కులను అందజేశారు.

# ఘనంగా చక్రస్నానం.



అత్తిలి – జూన్ 11 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు లో గల వరాల వెంకటేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా శ్రీవారి చక్రస్నానం అత్యంత ఘనం గా నిర్వహించారు. మేళ తాళాలతో స్వామి వారిని ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో చెరువు వద్దకు వెళ్లి చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. స్వామి వారిని మల్లెపూలతో విశేషంగా అలంకరించారు. పూర్ణాహుతి , ధ్వజావరోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సన్న బియ్యంతో ఆహారం అందించేందుకు ఏర్పాట్లు పూర్తి

## జాయింట్ కలెక్టర్,



పెనుమంట్ర, జూన్–11, ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పాఠశాలలు, హాస్టల్, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన, రుచికరమైన, ఆహారాన్ని అందించుటకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మార్టేరులో శ్రీ ఎస్ వి జి ఉన్నత పాఠశాల, పొలమూరు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థు లకు మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేసిన ఫైన్ వెరైటీ రైస్ ప్యాకెట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యం నాణ్యత ఎలా? ఉన్నాయి, సరఫరా ఎలా జరిగాయి, వాటిని పిల్లలకు ఏ విధముగా తయారు చేసి పెట్టాలి దానిపై సిబ్బందితో మాట్లాడారు. పిల్లలకు రుచికరముగా నాణ్యతతో వంటలు తయారుచేసి పెట్టాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వద్ద మెయిన్ గేటు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్నందున వాహనాల రాకపోకల వలన విద్యార్థులకు ప్రమాదకరంగా ఉందని స్థానికులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పరిసరాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ గేటును తూర్పు వైపునున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ ఎనక వైపుకు రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.14.50 లక్షల వ్యయంతో జరుగుతున్న వసతి గృహం రిపేరు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# జగన్నాధపురం లే-అవుట్ పై విచారణను త్వరితగతిన పూర్తి చేయాలి

## జెసి రాహుల్ కుమార్ రెడ్డి

పెనుమంట్ర, జూన్–11, ప్రభాతవార్త: మండలంలోని జగన్నాధపురం లే–అవుట్ పై సమగ్ర విచారణ జరిపి నివేదికను త్వరితగతిన అందజేయాలని విచారణ కమిటీగా నియమించిన ఐదుగురు తహసీల్దారుల బృందాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం మండలంలోని మార్టేరు జగన్నాధపురం పుంత లే–అవుట్ విచారణకు సంబంధించి నియమించిన తహసిల్దార్ల బృందంతో జిల్లా జాయింట్ కలెక్టర్ పెనుమంట్ర తహసిల్దార్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 362 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఆ లేఅవుట్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని లబ్ధిదారుల్లో అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు గుర్తించాలని అన్నారు. త్వరితగతిన సర్వే పూర్తి చేసి నివేదికన అందజేయాలని విచారణకు నియమించిన ఐదుగురు తహసిల్దారుల బృందాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్



కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో పెనుగొండ, పోడూరు, ఆచంట, నరసాపురం, పెనుమంట్ర తహసిల్దార్ లో జి.అనిత, మహమ్మద్ పాజిల్, కనకరాజు, ఎ.సత్యనారాయణ, వై.రవికుమార్, బృందం సభ్యులు, తదితరులు ఉన్నారు.

# మావుళ్లమ్మ ఆలయంలో చండీ హెూమం



భీమవరం జూన్ 11 ప్రభాతవార్త: పౌర్ణమి సందర్భంగాబుధవారం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ వేదపారాయణ దారులు చండీ హెూమం నిర్వహించినారు. 62 దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో హెూమం జరిగింది.

# నే డే తణుకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు.

అత్తిలి – జూన్ 11 ( ప్రభాత వార్త ): తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం ఉదయం 9:30 గంటలకు తణుకు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు కూటమి ప్రభుత్వం వచ్చి చంద్రబాబు నాయుడు సీఎంగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం అయినందున సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. 10:30 గంటలకు ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో నూతన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొంటారు. 12:00 గంటలకు ఇరగవరం మండలం ఇరగవరం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనం పథకం లో భాగంగా సన్న బియ్యం తో విద్యార్థులకు భోజనం పెట్టి, అనంతరం పుస్తకాలను అందజేస్తారు. సాయంత్రం 4:00 గంటలకు విజయవాడలో సీఎం మీటింగ్లో పాల్గొంటార ని ఎమ్మెల్యే కార్యాలయం వారు తెలిపారు.

# ఎస్పైకు శుభాకాంక్షలు తెలిపిన తెదేపా మండల అధ్యక్షులు అశోక్

వేలేరుపాడు, జూన్11, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి.నవీన్ కుమార్ ను తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో శాఖమూరి సంజీవులు, కొమ్మన వెంకటేశ్వరరావు, కరటూరి రాధాకృష్ణ, కట్టం రాంబాబు, గొంది నాగేశ్వరరావు, చాపల శ్రీను, అమరవరపు వెంకన్న, పసుపులేటి లక్ష్మయ్య, కోటిపల్లి ముత్యాలరావు, కురిమెళ్ళ సుధాకర్, పుల్లారావు పాషా, సరిహద్దుల వీర్రాజు, వాసిరెడ్డి జగన్, రామారావు, చిట్టిపోతుల పోసి, సలీం, త్రిమూర్తులు, కురిమెళ్ళ కృష్ణ, కుక్కునూరు సత్తిబాబు రాంబాబు, జేమ్స్, శ్రీను, సీతారాములు, కన్నయ్య,హనుమంతు, సవలం సూరి, ముత్యాలు, ఇంకా అనేకమంది నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి శు



భాకాంక్షలు తెలపడం జరిగింది.

# సాంప్రదాయబద్ధంగా లక్ష్మి గణపతి హెూమం

భీమవరం జూన్ 11 ప్రభాతవార్త: పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన లీల ధనరాజ్, బొలిశెట్టి నాగేశ్వరరావు, రంగమాంబ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, శ్రీచక్ర నవవర్ణార్చన, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాలతో సాంప్రదాయ బద్దంగా లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్న



కొయ్యలగూడెం ప్రభాత వార్త జూన్ 11: నాపై వ్యక్తిగతంగా దురుద్దేశంతో ఆడియో మార్పింగ్ చేసి సామాజిక మాధ్యమాలలో దుష్ప్ర ప్రచారం చేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా కోయిలగూడెం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడిగా జేష్ట రామకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల కాలంలో సామాజిక మాధ్యమాల ద్వారా తెలుగుదేశం పార్టీ లో ఉన్నటువంటి సోదరీమణులను సోదరులను దుర్భాషలాడినట్లు వస్తున్న వార్తలను నేను ఖండిస్తున్నానని అన్నారు. సోదరులు సోదరీమణులపై సామాజిక మాధ్యమాలలో వస్తున్నటువంటి పోస్ట్ లపై నేను వ్యక్తిగతంగా క్షమాపణ కోరుతున్నానని రామకృష్ణ తెలియజేశారు.

# నేడు, రేపు బస్ పాస్ కౌంటర్ పనిచేయదు



పెనుమంట్ర, జూన్–11, ప్రభాతవార్త: నరసాపురం డిపో నందు నేడు రేపు (గురువారం మరియు శుక్రవారం) తేదీలో విద్యార్థిని విద్యార్థులకు బస్ పాస్ కౌంటర్ పనిచేయదని డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి బుధవారం తెలిపారు. బస్సు పాసులు యొక్క గుర్తింపు డాక్యుమెంట్ (ఐడి), బస్ టికెట్లు రంగు మారడం వల్ల ఈ రెండు రోజులు పాస్ లు ఇవ్వడం జరగదని తెలిపారు. మరియు విద్యార్థులు తమ పాసులను ఆన్లైన్ చేసుకొని రావాలన్నారు. అలా చేసుకొని వచ్చిన యెడల బస్సు పాసుల కౌంటర్ దగ్గర ఎక్కువ సమయం వరుసలో నిలబడే అవసరం ఉండదన్నారు. ఈ సూచనలు తప్పకుండా పాటించవలెను. స్టూడెంట్స్ అందరూ సహకరించగలరని సుబ్బారెడ్డి తెలిపారు.

# 17న సీఎస్ఎన్ కళాశాల యోగాసనాలు, ప్రదర్శనలు

## - డా.చీడే సత్యనారాయణ

భీమవరం జూన్ 11 ప్రభాతావార్త : పది ఆసనాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని సీఎస్ఎన్ కళాశాల కార్యదర్శి డా చీడే సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డా ఎస్ సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బుధవారం సీఎస్ఎన్ కళాశాలలో యోగ దినోత్సవ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెదడు చురుగ్గా ఉంటేనే రోజువారి చేసే పనులు కూడా ఉత్సాహంగా పూర్తి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, యోగాతోనే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈనెల 17న సిఎస్ఎన్ కళాశాలలో జిల్లా అధికారుల పిలుపు మేరకు యోగ ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



నెలరోజులపాటు యోగ దినోత్సవ కార్యక్రమాలు జిల్లాలో అనేక చోట్ల యోగాసన కార్యక్రమాలు చేపడుతున్నారని, జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశాల మేరకు ఈనెల 17న సీఎస్ఎన్ కళాశాలలో జరిగే యోగ దినోత్సవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వదుపు గోపి, ఎండి సలీం ఖాన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రవాణా శాఖ నిభందలకు వ్యతిరేకం ఉన్న

## విద్యాసంస్థల బస్సుల పై చర్యలు తీసుకోవాలి

భీమవరం జూన్ 11 ప్రభాతవార్త : జిల్లాలో రవాణాశాఖ నిబంధనలను వ్యతిరేకంగా విద్యాసంస్థల్లో బస్సులు, వ్యాన్లు నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అలాగే ఫిట్నెస్ లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కువ మంది విద్యార్థులను తరలిస్తున్న చైతన్య,నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ బృందం జిల్లా రవాణా శాఖ అధికారి టి ఉమామహేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చైతన్య నారాయణ,భాష్యం అలాగే ఇతర విద్యాసంస్థలు రవాణా శాఖ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టం వచ్చిన రీతిలో గారు చెప్పే నియమాలు గాలికి వదిలేసి ఇష్టం వచ్చినట్టు ఉన్నారు తెలియచేసారు. ఆయన స్పందిస్తూ జిల్లా రవాణాశాఖ అధికారులు అందరికీ వెంటనే సమాచారాన్ని తమ నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై శాఖా పరమైన




చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్ల ను పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా జంగారెడ్డిగూడెం ఆర్డీఓ,తహసిల్దార్ కార్యాలయాల ఎదుట బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేఎస్ శంకరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే బాలసౌరి, జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్షులు గొల్లమండల శ్రీనివాసరావు,కార్యదర్శి పిఎన్ వి రామారావు, కె రవి కిరణ్ ,కలపాల శ్రీనివాసరావు,కుమార స్వామి, బాబురావు, కిషోర్ బాబు, ఎన్ శ్రీనివాసరావు,కృష్ణ, వెంకట్ , వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌లో పవన్ కల్యాణ్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభమైంది. బుధవారం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో అఫీషియల్‌గా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో పాటు, సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రా నికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్ లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్. స్క్రీన్ ప్లే కె. దశరథ్ రాశారు, అడిషినల్ రైటింగ్ సి చంద్ర మోహన్. తారాగణం: పవన్‌కళ్యాణ్, శ్రీలీల, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్ శంకర్. ఎస్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, స్క్రీన్ ప్లే: కె దశరథ్, రచన సహకారం: సి చంద్ర మోహన్, సినిమాటోగ్రఫీ: ఆయనంక బోస్, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైనర్: ఆనంద్ సాయి, సిఇఒ: చెర్రీ, ఫైట్స్: రామ్ లక్ష్మణ్, మార్కెటింగ్: ఫస్ట్ షో, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'కుబేర' నుంచి సాంగ్ రిలీజ్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మికమందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియా మూవీ శేఖర్ కమ్ముల కుబేర. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్‌ఛేంజర్ గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, ట్రాన్స్ ఆఫ్ కుబేర చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని పీ పీ డుమ్ డుమ్ పాటని ముంబయిలో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో ధనుష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కుబేర చాలా స్పెషల్ ఫిలిం. చాలా డిఫరెంట్ ఫిలిం. నా మనసుకు చాలా దగ్గరైన సినిమా. ఈ సినిమా షూటింగ్ ఫెంటాస్టిక్ ఎక్స్పీరియన్స్. నాగార్జునతో కలసి వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా పాజిటివ్ టీంతో కలిసి పని చేసాం. ఈ సినిమాలో బెగ్గర్ క్యారెక్టర్‌ని ప్లే చేశాను. ఈ పాత్ర కోసం ఎంతో రీసెర్చ్, హోమ్ వర్క్ చేశ్శా అని చెప్పను (నవ్వుతూ). మా డైరెక్టర్ గారిని ఫాలో అయ్యాను. శేఖర్ బ్రిలియంట్ డైరెక్టర్. ఇలాంటి క్యారెక్టర్‌ని నేను ఇప్పటివరకు చేయలేదు. డైరెక్టర్ శేఖర్ వెరీ ప్యూర్ పర్సన్. ఆయన కారణంగానే ఈ సినిమా చేశాను. ఆయన 20 నిమిషాలు ఈ కథ చెప్పారు. ఆయన ఎనర్జీ నాకు చాలా నచ్చింది. వెంటనే ఓకే చేశాను. చాలా హానెస్ట్‌గా తీసిన సినిమా ఇది. ఈ సినిమా నా బాల్యాన్ని గుర్తుకు తెచ్చింది. ఓ దంప్ యార్డ్‌లో దాదాపు 7 గంటలపాటు నేను, రష్మిక షూటింగ్‌లో పాల్గొన్నాం. అక్కడ అంతసేపు ఉన్నా ఆమె బాగానే ఉంది. నాకేం వాసన రావట్లేదు అని చెప్పింది. మరి ఆమెకు ఏమైందో నాకు తెలియదు (నవ్వుతూ). ఇలా ఎన్నో మంచి జ్ఞాపకాలు పంచిందీ కుబేర. జూన్ 20న ఈ సినిమాని చూడండి. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మీరందరూ చూపించే ప్రేమకి కృత జ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్‌గా చేయాలి అనుకున్న ప్పుడు శేఖర్ వచ్చారు. ఆయన తో గత 15 ఏళ్లుగా పని చేయా లని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పిన ప్పుడు మరో ఆలోచన లేకుండా ఓకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలి టీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్భ్‌తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్ హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను.



# దర్శకుడు రవికుమార్ చౌదరి కన్నుమూత

మన టాలీవుడ్‌లో చాలా వరకు సూపర్ హిట్ సినిమాలు ఆడియెన్స్ కి బాగా తెలిసినవి కూడా ఉంటాయి కానీ అలాంటి బ్యాంగర్ హిట్స్‌ని అందించిన దర్శకులు ఒకింత అండర్ రేటెడ్‌గానే ఉంటా రు. మరి అలా మన తెలుగు ఆడియెన్స్ మర్చిపోలేని కొన్ని మాస్ హిట్ చిత్రాల్లో గోపీచంద్ యజ్ఞం కూడా ఒకటి. ఒక్క యజ్ఞం మాత్రమేకాకుండా బాలయ్యతో వీరభద్ర, నితిన్‌తో ఆటాడిస్తా అలాగే మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్‌కి భారీ హిట్ పిల్లా నువ్వు లేని జీవితం లాంటి సినిమాలు దర్శకత్వం వహించిన ప్రముఖ



దర్శకుడు రవికుమార్ చౌదరి ఇక లేరు అనే విషాద వార్త ఇప్పుడు సినీ వర్గాల్లో బయటకి వచ్చింది. అయితే తాను ఆకస్మిక గుండెపోటు వచ్చిన కారణంగా తుది శ్వాస విడిచారట. కాగా తన నుంచి చివరి సినిమాగా జోవియల్ స్టార్ రాజ్ తరుణ్‌తో తిరగబడరా సామీ వచ్చింది. ఇక ఈ దర్శకుని మరణ వార్తతో సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మరి వారి పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని ఆశిస్తున్నాం. ఓం శాంతి.




# 'పా పా' ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ డాడా తెలుగు ప్రేక్షకుల ముందుకు పా పా పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. పా పా చిత్రాన్ని జేకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవు తోంది. మంగళవారం నటసింహం బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా పా పా చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శ కులు ఎ. కోదండరామిరెడ్డి, బి.గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎ.కోదండరామిరెడ్డి మాట్లా డుతూ, ఇప్పుడే పా పా మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్‌తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోట గారికి పా పా చిత్రంతో ఘన విజయం దక్కాలి. సురేష్ కొండేటి ఏ సినిమా సక్సెస్‌అవుతుందో బాగా గెస్ చేయ గలదు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ, మా సురేష్ కొండేటి ఎన్నో తమిళ మూవీస్‌ను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్‌లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. డా డా సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగు లో పా పా పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగు న్నాయి, ట్రైలర్‌ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోటకి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ నీరజ కోట మాట్లాడుతూ, మా జేకేఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద చేస్తున్న ఫస్ట్ మూవీ పా పా. ఈ చిత్రం తమిళంలో డా డా పేరుతో రిలీజై ఘన విజయాన్ని సాధించింది.

# 'నభా నటేష్' గ్లామర్‌కు ఫ్యాన్స్ ఫిదా

అందమైన ఇస్మార్ట్ బ్యూటీ కి అభిమానులు పెద్ద ఎత్తున ఉన్నారు. అందుకే ఈమె ఇన్‌స్టా గ్రామ్‌లో ఫోటోలు షేర్ చేసిన వెంటనే లక్షల మంది లైక్ చేయ దం మాత్రమే కాకుండా ఫోటోను షేర్ చేస్తూ, వావ్, సూపర్ అంటూ కామెంట్స్ చేస్తూ ఉంటారు. బ్లాక్ ఔట్ ఫిట్‌లోనూ మెరిసి పోతున్న ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్‌ను ఎంత పొగిడినా తక్కువే అంటూ అభిమానులు సైతం నెట్టింట కామెంట్ చేస్తున్నారు. ఇలాంటి ముద్దుగుమ్మ ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆ జ్ఞాపకాల్లోనే ఇంకా కీర్తి సురేష్ కర్ణాటకలోని శృంగేరిలోని పాఠశాలకు వెళ్లిన ఈమె ఉడిపిలోని ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదివింది. జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. చిన్నప్పటి నుంచే భరతనాట్యం నేర్చుకున్న ఈమె అనేక పోటీల్లో పాల్గొని విజయాలను సొంతం చేసుకుంది. కెరీర్ ఆరంభం నుంచే నటనపై శ్రద్ధ పెడుతూ వచ్చిన ఈమె పలు సినిమాల్లో మెప్పించింది. కానీ లక్ కలిసి రాలేదు. ఈమెకు ముందు ముందు అయినా సినిమాల్లో మంచి విజయాలు దక్కాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇండస్ట్రీలో ఈమె ముందు ముందు హీరోయిన్‌గా బిజీ అవ్వాలని కోరుకుంటున్నారు. ఇంతటి అందగత్తకు ఇంతకు మించి అన్నట్లుగా రావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.






# 'సూర్య46' షూటింగ్ షురూ

వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తు న్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్‌ను ప్రారం భించారు. ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటిసారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవు తుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది. తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33 తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు సూర్య 46తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు. లోతైన భావోద్వేగాలను, వాణిజ్య అంశాలను మిళితం చేస్తూ ప్రస్తుత తరంలో గొప్ప కథకులతో ఒకరిగా పేరు పొందారు దర్శకుడు వెంకీ అట్లూరి. గత రెండు చిత్రాలు సార్(వాతి), లక్కీ భాస్కర్ ఘన విజయాలను సాధించి.. దర్శకుడిగా వెంకీ అట్లూరి స్థాయిని మరింత పెంచాయి. సార్, లక్కీ భాస్కర్ తరహాలోనే మరో గొప్ప కథను అందించబోతున్నారు వెంకీ అట్లూరి. సూర్య 46పై రోజురోజుకి అంచనాలు పెరిగిపోతున్నాయి. ప్రేమలుతో ఆకట్టుకున్న యువ సంచలనం మమిత బైజు కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో రవీనా టాండన్ తెలుగు సినీ పరిశ్రమకు తిరిగి వస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సార్(వాతి), లక్కీ భాస్కర్ చిత్రాలతో తన సంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జి.వి.ప్రకాష్ కుమార్.. మరోసారి వెంకీ అట్లూరితో చేతులు కలిపి, తన సంగీతంతో మాయ చేయబోతున్నారు. ఈ చిత్ర కోసం ప్రతిభగల సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా నిమిష్ రవి, కళా దర్శకుడిగా బంగ్లాన్ వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అద్భుతమైన చిత్రాలను అందిస్తూ, వరుస ఘన విజయాలను ఖాతాలో వేసుకుంటున్న నిబద్ధత గల నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాని 2026 వేసవిలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్కింగ్ టైటిల్: సూర్య46 - ప్రొడక్షన్ నెం. 33, తారాగణం: సూర్య, మమిత బైజు, రవీనా టాండన్, రాదిక శరత్ కుమార్, సాంకేతికబృందం: రచన, దర్శకత్వం: వెంకీఅట్లూరి, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: జి.వి. ప్రకాష్ కుమార్, ఛాయాగ్రహణం: నిమిష్ రవి, కూర్పు: నవీన్ నూలి, కళ: బంగ్లాన్, ఫైట్ మాస్టర్: వి.వెంకట్, కొరియోగ్రాఫర్: విజయ్‌బిన్నీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: యలమంచిలి గోపాలకృష్ణ, లైన్ ప్రొడ్యూసర్: ఉమామహేశ్వరరావు, బ్యానర్స్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సమర్పణ: శ్రీకర స్టూడి యోస్, పీఆర్ఓ: లక్ష్మీ వేణు గోపాల్.




# బాలీవుడ్‌లో హైప్ పెంచిన అనన్య పాండే 'కంట్రోల్'

బాలీవుడ్ హీరోయిన్ అనన్య పాండే లైగర్ సినిమాతో టాలీవుడ్ సినీ పరిశ్రమ కు ఎంట్రీ ఇచ్చింది. విజయ్ దేవరకొండ సరసన నటించి.. ఈ బ్యూటీ మంచి మార్కులే కొట్టేసింది. కానీ ఈ మూవీ ప్రేక్షకల్ని అంతగా ఆకట్టుకోలేక పోయింది. తర్వాత ఈ బ్యూటీ రాకీ ఔర్ రాణి స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ పతి పత్నీ ఔర్ వో, ఖాలీ పీలీ, గెహ్రాయాన్, డ్రీమ్ గర్ల్ 2, ఖో గయే హమ్ కహాన్బాడ్ న్యూజ్ ఖేల్ ఖేల్ మే సీటీఆర్ఎల్ వంటి తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి జనాల మెప్పు పొందింది. అనన్య పాండే బాలీవుడ్లో నటించిన కంట్రోల్ అనే సైబర్ థ్రిల్లర్ సినిమా తెలుగులో కూడా స్ట్రీమింగ్ అయిన విషయం తెలిసిందే. సైబర్ థ్రిల్లర్గా డిఫరెంట్ పాయింట్తో తెరకెక్కించిన ఈ మూవీ ఏకంగా సినిమా నాలుగు భాషల్లో విడుదల చేశారు. నేరుగా ఓటీటీలోనే రిలీజ్ చేశారు మేకర్స్. మొదటి ట్రైలరే ఈ మూవీపై జనాల్లో భారీ హైప్ పెంచిందని చెప్పుకోవచ్చు. ఫ్యూచర్లో ఏఐ టెక్నాలజీ.. సోషల్ మీడియా.. మనుషుల్ని ఏ లెవల్లో ప్రభావితం చేస్తుందో.. దీన్ని ఎలా కంట్రోల్ పెట్టాలనే స్టోరీ నే దర్శకుడు విక్రమాదిత్య ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇందులో అనన్య పాండేతో పాటుగా విమాన్ స్మాట్ కీలక పాత్రలో నటించాడు. ఇదంతా పక్కనపెడితే.. అనన్య పాండే ఓ వైపు సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలోమాత్రం తరచూ యాక్టివ్ గానే కనిపిస్తుంటుంది. తరచూ నెట్టింట ఏదో ఒక పోస్ట్ పెడుతూ అభిమానుల్ని అలరిస్తుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ పోస్ట్ పంచుకుంది. ఇందులో పలు ఫోటో లు ఫ్యాన్స్‌తో షేర్ చేసుకుంది. ఈ పిక్స్ వీక్షించిన నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తు న్నారు. ముఖ్యంగా ఆరో పిక్ మాత్రం ఊహించ నిది అంటూ క్రేజీ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# ఆర్థిక ఇబ్బందులు లేకుండా !



డబ్బు సంపాదించడమే కాదు.. డబ్బు నిర్వహణ గురించి కూడా మహిళలకు తెలిసుండాలంటున్నారు ఆర్థిక రంగ నిపుణులు. అప్పుడే ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండొచ్చు.

**ప్రతి రూపాయీ లెక్కే!**

నోట్‌ప్యాడ్ 3. పెళ్లయ్యాక అందరు మహిళలు ఉద్యోగం చేయలేదు. ఒక్కోసారి కుటుంబ బాధ్యతలు, ఇతర కారణాల రీత్యా వివాహం తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి గృహిణిగా కొనసాగాల్సి ఉంటుంది. అలాంటప్పుడు కూడా ఇంట్లో ఉన్నా డబ్బు నిర్వహణపై దృష్టి పెట్టి ప్రతి రూపాయి వృథా కాకుండా బడ్జెట్ వేసుకోవడం ఎంతో ముఖ్యమంటున్నారు. ఈ నెలనెలా ఇంటి అవసరాలు, ఖర్చులకు సంబంధించి భార్యాభర్తలిద్దరూ చర్చించుకొని కొంత బడ్జెట్‌ను నిర్ణయించుకోవాలి. అందులో అత్యవసరమైన వాటికే ఖర్చు పెట్టి మిగిలిన నిపుణుల సలహాతో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో ఉపయోగించుకోవచ్చు.

**వాళ్ల అవసరాలే ముఖ్యం!**

అనుకోకుండా భర్తను కోల్పోవడం లేదంటే భర్త నుంచి విడిపోవడం.. ఈ రెండు సందర్భాల్లో సింగిల్ మదర్ గానే మహిళలు తమ పిల్లల బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఇలాంటప్పు పిల్లల చదువు, పెళ్లి.. వంటి దీర్ఘకాలిక లక్ష్యాల పైనే ఎక్కువ దృష్టి పెట్టాలని నిపుణుడైతే ప్రస్తుతం వీటికి సంబంధించిన పొదుపు, పెట్టుబడి పథకాల్లో డబ్బు జమ చేయాలంటే.. అలాగే టర్మ్‌సూరెన్స్ పాలసీని తీసుకోవడం అవసరం... దీనివల్ల పిల్లల భవిష్యత్తు అవసరాలను తీర్చవచ్చు. దీనితో పా కనీసం ఆరు నెలలకు సరిపడా అత్యవసర నిధిని జమ చేసుకోవడమూ ముఖ్యమేనంటున్నారు అలాగే మీ పెట్టుబడులు, వాటిలోని లాభనష్టాల గురించి కూడా ఏ నెలకానెల చెక్ చేసుకోవద్దు.

**రిటైర్మెంట్ తర్వాతా..!** సాధారణంగా చాలామంది విషయంలో.. రిటైర్మెంట్ వయసు వచ్చే నాటికే పిల్లల చదువులు, పెంటి రుణం.. వంటి పెద్ద లక్ష్యాలన్నీ తీరిపోతాయి. ఈ మిగిలిన సొమ్ములో సీనియర్ సిటిజన్స్ సేవింగ్ స్కీమ్, పోస్టాఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్, ఎఫ్ఈ, మ్యూచువల్ ఫండ్స్.. వంటి రిస్క్ తక్కువగా ఉండే వారి సలహాతో పెట్టుబడి పెట్టచ్చు. ఇలా పొదుపు చేసిన డబ్బును మీ అవసరాలకు ఉపయోగించుకోవచ్చు.

# అడవుల పరిరక్షణ కోసం కృషి..

**ఈసారి యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో అమ్మాయిలే టాపర్లు, దాన్ని కొనసాగిస్తూ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లోనూ అమ్మాయే విజయఢంకా మోగించింది. పేరు కనికా అవాబ్ రెండు వైఫల్యాల తరవాత అందుకున్న విజయమిది.**

తాజా సివిల్స్ ఫలితాల తరవాత కనిక నిరాశకు గురైంది. సివిల్స్ విజేతల్లో ఆమె పేరు లేకపోవడమే మూడేళ్ల కష్టం మది! వృథా అయితే బాధ సహజమే. అలాగని అందులోనే ఉండి పోలేదామె. ఈసారి మరింత బలంగా కృషిచేయనుంది.



కట్ చేస్తే... యూపీఎస్సీ ఐఎఫ్ఎస్ ఫలితాలు విడుదలయ్యాయి. ఆ ఫలితాలను చూశాక ఆమె నమ్మలేకపోయింది దానిలో తన పేరు లేదు. ఏకంగా అఖిల భారత స్థాయిలో తొలి ర్యాంకు సాధించిందామె. ఇక తన ఆనందం పట్టడం ఎవరి తరమూ కాలేదు. కనికది రాంచీ చదువులో మొదటినుంచీ ముందే. నాన్న అభయ్ కుమార్ సిన్హా జడ్జిగా పదవీ విరమణ చేశారు. అమ్మ అనితా సిన్హా, ఒక్కతే అమ్మాయి. అందుకే కనిక ఏం చేస్తానన్నా పూర్తి స్వేచ్ఛనిచ్చారామె తల్లిదండ్రులు, బీఈసీ సీ జువాలజీ చేసిన తరవాత కనిక... ఢిల్లీలోని జేఎన్ యూలో ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో పీజీ చేసింది. అక్కడే ఆమె సివిల్స్ లక్ష్యం పెట్టు కుంది. అయితే అందరిలా కోచింగ్ సంస్థలో చేరాలనుకోలేదు. సొంతంగా ప్రయత్నించాల నుకున్నా. 2021లో సన్నద్ధత ప్రారంభించా. లైబ్రరీలు, రీడింగ్ రూమ్‌లో చదువుకునేదాన్ని. తరవాత ఇంటికొచ్చి ఇక్కడే సిద్ధమవడం ప్రారంభించా, యూట్యూబ్, ఆన్‌లైన్‌లో సమాచారాన్ని సేకరించుకునేదాన్ని. ఇంటర్వ్యూకు మాత్రం సాయం తీసుకున్నా. కొన్ని పాఠ్యాంశాల కోసం ఆన్‌లైన్ తరగతులకు హాజరయ్యా'నని కనిక తొలిసారి విఫలమైనా పట్టించుకోలేదు. రెండోసారి దేశం అభివృద్ధి చెందడ మంటే టెక్నాలజీ దిశగా ముందుకు వెళ్లే సరిపోదు. అడవులనూ సంరక్షించుకోవాలని గ్రహించింది. అందుకే ఐఎఫ్ఎస్‌పైనా దృష్టి పెట్టింది. రెండూ ఒకేసారి రాసి సివిల్స్ విఫలమైనా ఐఎఫ్ఎస్‌లో ర్యాంకు సాధించింది. వైఫల్యాలు వచ్చినప్పుడు కుంగిపోవడం మామూలే. అలాంటప్పుడు ఇంట్లోవాళ్ల అండా అవసరం. అది నాకు దొరికింది. రోజుకు ఏడు గంటలు చదివేదాన్ని. సోషల్ మీడి దూరంగా ఉన్నా. యూపీఎస్సీ పరీక్షలేమీ రాకెట్ సైన్స్ కాదు. బోలెడంత డబ్బులు తీసుకుంటేనే సాధిస్తామనీ లేదు. సొంతంగానూ ప్రయత్నించొచ్చు. కాకపోతే ఆత్మవిశ్వాసం కోల్పో కూడదు అన్న సలహానిస్తోన్న కనిక ఒడిశా కదర్ని ఎంచుకుంది. అక్కడి బయో పర్యావరణం, అడవులు ఆమెను ఆకర్షించాయి. వాటి పరిరక్షణకు కృషి చేస్తానంటోంది కనిక పీహెచ్‌ఎ చేస్తోంది.

**లక్ష్యం కోసం. ఒట్టుతీసి గట్టుమీద పెట్టా!**

**ఓపక్క రవాణాశాఖ అధికారిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే తన లక్ష్యమైన 'ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్'కు కీలక సిద్ధమయ్యారు.** ఐశ్వర్యారెడ్డి. తాజాగా యూపీఎస్సీ విడుదల చేసిన ఐఎఫ్ఎస్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 13వ ర్యాంకు సాధించారు ఐశ్వర్య. లక్ష్యం కోసం కష్టపడి పనిచేయడం అమ్మ నుంచే నేర్చుకున్నా. అమ్మ పద్మావతి, స్పెషల్ క్లాస్ గుత్తేదారు. నేటికీ పురుషాధిక్యమే రాజ్యమేలుతున్న నిర్మాణరంగంలోకి 40 ఏళ్ల కిందటే అడుగు పెట్టిందామె. ఇంటి బాధ్యతలను సమర్థంగా, ప్రణాళికా బద్ధంగా నెరవేరుస్తూనే గుత్తేదారుగానూ రూ.కోట్ల విలువైన పనులు చేయించింది. ఆచార్యుడిగా నాన్న మంచి వృత్తిలో తనకంటూ గుర్తింపు ఉండాలన్న ఉద్దేశంతో ఎంతో శ్రమించేది. కొన్నిసార్లు తెల్ల వారుజామునే వెళ్లి రాత్రి ఎప్పుడో తిరిగి వచ్చేది. తాను చేయించుకున్న నిర్మాణ పనుల పరిశీలన దగ్గరుంది. అమ్మలోని ఆ కష్టపడేతత్వమే నాకు స్ఫూర్తినీ, ప్రేరణనూ కలిగించాయి. నాన్న వై.రామచంద్రారెడ్డి. ఎస్.వి. విశ్వవిద్యాలయంలో చరిత్ర ఆచార్యుడిగా చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత కళాశాలలో చేరి లా కోర్సు పూర్తిచేయడంతోపాటు న్యాయ వాదిగా కొత్త కెరియర్‌కు సిద్ధమవుతున్నారు. ఈ వయసులోనూ వాళ్ళు పడుతున్న తపన చూసి నా లక్ష్యం విషయంలో రాజీపడకూడదను కున్నా. మా సొంత కడప, నాలుగో తరగతి నుంచే ఓ పాఠశాలలో చేర్చారు. అమ్మ వచ్చి ఎంత ఉన్నా పరీక్షల సమయంలో రోజూ మాకు ధైర్యం చెప్పేది. ఆమె మాపై చూపే ప్రేమ, మా చదువులపైన శ్రద్ధ, పెట్టుకున్న ఆశలు నాలో పట్టుదలను రగిలేవి. దీనితో ఒక్కక్షణం కూడా వృథా చేయకుండా చదివేదాన్ని. ఐఐటీమద్రాస్ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్ చేశా,

**కార్పొరేట్ ఉద్యోగం వదిలి....**

ఇంజినీరింగ్ కాగానే అత్యుత్తమ వేతనంతో పేటీఎం సంస్థలో ఉద్యోగం వచ్చింది. ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటేనే ప్రజాసేవ చేయగలను అనిపించింది. దాంతో ఉద్యోగానికి రాజీనామా చేసి. యూపీఎస్సీకి సిద్ధమయ్యాను. నాకు పర్యావరణం అంటే మక్కువ. అందుకే ఐ.ఎఫ్.ఎస్. సర్వర్ పై ఎక్కువగా దృష్టిసారించా. 2018లో రాసిన ఏపీపీఎస్సీ గ్రూప్1 ఫలితాలు 2022లో విడుదలయ్యాయి. 18వ ర్యాంకు వచ్చింది.




రవాణాశాఖలో ఆర్.టి.ఒ.గా ఎంపికయ్యా. జిల్లా రవాణాశాఖ అధికారిణిగా పదోన్నతి రావడంతో నంద్యాల వచ్చాను. ఉద్యోగం చేస్తూనే చదువుకున్నా... ఓ పక్క విధులు నిర్వర్తిస్తూనే నా అంతిమ లక్ష్యమైన ఐఎఫ్ఎస్ కోసం నిరంతరాయంగా శ్రమించాను. చిన్నప్పట్నుంచీ గంటలకొద్దీ కూర్చొని చదువుకోవడం, పనిచేయడం అలవాటు, దాంతో నాకు ఉద్యోగ బాధ్యతలు ఏమాత్రం భారంగా అనిపించలేదు. ఉద్యోగం, చదువు కోసం రోజుకు 15 గంటలు శ్రమించేదాన్ని, అధికార బాధ్యతలవల్ల కొన్నిసార్లు చదవడానికి సమయం దొరికేది కాదు. దాంతో నాకు వెంటనే ర్యాంకు రాలేదు. ఒకింత నిరాశ ఆవరించినా ఆ ఓటమి పట్టుదలను మరింత పెంచి, కష్టపడి చదివేలా చేసింది.

# ఆడంబరానికి పోల్కీ నగలు









పోల్కీ నగలు.. రాచరికపు హుందాతనానికీ, ఆడంబరానికీ అద్దం పట్టేలా ఉంటాయి. పోల్కీలంటే పాలిష్ చేయకుండా, కత్తిరించకుండా సహజంగా ఉపయోగించే వజ్రాలే. వీటిని నేలపొరల నుంచి సేకరించి, శుభ్రపరిచి నేరుగా నగల్లో పొదుగుతారు. అందుకే ఇవి రకరకాల ఆకృతుల్లో ఉంటాయి. సహజ మెరుపుతో ధగధగలాడే మొగలుల కాలంనాటి ఈ జ్యూయెలరీకి ఉత్తరాదిన బోలెడంత పాపులారిటీ. ముఖ్యంగా రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల్లో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. ఈ పోల్కీలు.. కుందన్, మీనాకారీ, జాడౌ పనితనంతో నగల్లో ఒదిగిపోయి చూపరులను కట్టిపడేస్తుంటాయి. ముఖ్యంగా ధనికవర్గాలు, బాలీవుడ్ తారలు ఎక్కువగా ఇష్టపడే ఇవి ఇప్పుడు సామాన్యులకోసం కొత్తదనాన్ని చుట్టుకుని వచ్చేశాయి. ముఖ్యంగా సెమీప్రెషియస్ రకాల్లో అన్నివర్గాలనూ ఆకట్టుకునేలా తయారుచేస్తున్నారు. అయితే, మొన్నమొన్నటివరకూ చిన్న చిన్న పోల్కీలు కుందన్ స్టైల్‌లో కనువిందు చేసి హారాలు.. ఇప్పుడు పెద్ద పెద్ద పోల్కీలతో జిగేల్‌మనిపిస్తున్నాయి. మరి వాటినోసారి మనమూ చూద్దామా!















# జీన్స్ ఎక్కువకాలం మన్నాలంటే !

ఈ రోజుల్లో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా మహిళల క్యాజువల్ వేర్‌గా జీన్స్ మారి పోయింది. అయితే, వీటినీ సరిగా ఉంచుకోకపోతే అవి ఎక్కువకాలం నాణ్యంగా,మన్నికగా ఉండవు. ఈ పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలిలా తీసుకోవాలి. ★ మొదటి సారి జీన్స్ నానబెట్టే సర్ఫ్ నీళ్లలో కాస్త రాళ్ల ఉప్పు కూడా వేయండి. ఇలా చేస్తే రంగు పోకుండా ఉంటుంది. మురికీ,మరకలూ త్వరగా వదులుతాయి.కొత్తదనమూ పోదు. ★. ముదురు రంగు జీన్స్‌లు మెరుపు తగ్గుతున్నాయా? అయితే వాటిని ఉతికిన తరవాత చివరిలో అరబకెట్ నీటిలో కప్పు బేకింగ్ సోడా కలిపి ముంచితీసి ఆరేయండి చాలు. మరకలు పడితే రెండు చెంచాల వంటసోడాలో కాస్త వినెగర్ కలిపి పేస్టులా చేసి మరక మీద రాయాలి. పావుగంటయ్యాక బ్రష్‌తో రుద్దితే త్వరగా వదిలిపోతుంది. ★. జీన్స్ కాస్త మందంగా ఉంటుంది కదా అని.. వేణ్నీళ్లలో నానబెట్టడం, బండకేసి బాదడం చేయొద్దు. దీనివల్ల దాని ఫైనింగ్‌తో పాటు మన్నికా తగ్గుతుంది. వీలైనంతవరకూ వీటిని చన్నీళ్లతోనే ఉతకాలి. అలానే జీన్స్‌ని వేసుకున్న ప్రతిసారీ ఉతికేయొద్దు. గాలికి ఆరనిచ్చి రెండు మూడుసార్లు వేసుకుంటే మంచిది.

## చెలి చిట్కా

మధుమేహానికి నాగముషిణి చెక్క గంధాన్ని శనగగింజ ప్రమాణం సేవిస్తూంటే రక్తంలో మూత్రంలో చక్కెరవ్యాధి కనిపించదు.

# వ్యథ

# నిద్ర ఆహారంపై శ్రద్ధ చూపండి



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న : నా వయస్సు 27 ఏళ్ళు. నిరోద్యోగిని ఇంకా పెళ్ళి కాలేదు. బాల్యం నుంచి నేను చదువులో చాలా చురుగ్గా ఉన్నాను. డిఎస్సీలో మూడు కేటగిరీలకు దరఖాస్తు చేశాను. తొలి కేటగిరీ పరీక్షలో తెలిసి కూడ ఆరు ప్రశ్నలకు తప్పు జవాబులు పెట్టాను. ఇక రెండు పరీక్షలు రాయాల్సి ఉంది. ఇప్పుడు రెండవ పరీక్ష కోసం సన్నద్ధం అవుతున్నాను అయితే మొదటి పరీక్షల్లో చేసిన తప్పులు పదే పదే గుర్తుకు వస్తున్నాయి. దీనితో ఆత్మవిశ్వాసం దెబ్బతిని మనసు కల్లోలం అవుతోంది. పుస్తకం తీసి చదువు దామంటే ఏకాగ్రత కుదరడం లేదు. మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన నాకు ఈ ఉద్యోగం చాలా అవసరం. నా జీవితం పెళ్ళి ఇతర అంశాలు ఉద్యోగంతో ముడిపడి ఉన్నాయి. తెలివి తేటలు ఉండి పరీక్షల సమయంలో తప్పు ఎందుకు చేశానో అర్థం కావడం లేదు. ఇప్పుడు గడిచి పోయిన విషయాన్ని మరచి పోలేకపోవడం విచిత్రంగా ఉంది. చదివిన విషయాలు మరచిపోతున్న నేను అనవసర విషయాలను మరచిపోలేక పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నాను. నేను ఎలాగైనా ఉద్యోగం సాధించాలన్న పట్టుదలలో చదువుతున్నాను. ప్రణాళికాబద్ధంగా రోజుకు 16 గంటలు చదువుతున్నాను. ఇతర పనులకు రెండు గంటలు పోగా 6 గంటలు నిద్రపోతున్నాను. కడుపు నిండా తింటే కంటికి కునుకు వస్తుందని సగం తింటున్నాను. రోజు15 నిమిషాలు ధ్యానం కూడ చేస్తున్నాను. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి నాలో జ్ఞాపకశక్తి ఏకాగ్రత ఎందుకు దెబ్బతింటున్నదో అర్థం కావడంలేదు. నేను 160 సెంటీమీటర్ల ఎత్తు 40 కిలోల బరువు ఉన్నాను. రుతుక్రమం రెండు మూడు నెలలకు ఒకసారి అవుతుంది. ఒక్కోసారి నాపై నాకే జాలివేసి దుఃఖం వస్తోంది. మా అమ్మ ఏదైనా సలహా చెపితే కసురుకుంటున్నాను. ఇలాంటి సమయాలలో గుండె వేగంగా కొట్టుకుంటోంది. అరి చేతుల్లో చెమట పడుతోంది. పెదాలు తడారి పోతున్నాయి. ఈ ప్రతికూల పరిస్థితుల నుంచి బయట పడి డిఎస్సీ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, తిరుపతి**



**జవాబు :** అమ్మా మీరు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే హార్మోన్ల అసమతుల్యత కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహార లేమి, నిద్రలేమి బరువు తక్కువగా ఉండటం అని చెప్పవచ్చు. దీనితో మీలో ఆత్మ విశ్వాసం దెబ్బతిని, ప్రతికూల ఆలోచనలు ఎక్కువవుతున్నాయి. దీనివల్ల పరీక్షల్లో తప్పు చేశారు. కాబట్టి మొదట మీరు లోపాలను సరిద్దుకుని ఒత్తిళ్లను నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేయండి. మీరు వయస్సు, ఎత్తుకు తగిన బరువు లేరు. దీనికి ప్రధాన కారణం సరిగా తినకపోవడం దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. అంటే ఈటింగ్ డిజార్డర్, ఒసిడి, సన్నగా ఉండాలన్న తపన, జీర్ణవ్యవస్థ లోపం లాంటివి. కాబట్టి ఒక సారి డాక్టరును సంప్రదించండి. ఈ సమస్య వారం పదిరోజుల్లో తీరేది కాదు. ఇంకో వారం లో జరిగే పరీక్షల కోసం ఒత్తిళ్ళ నిర్వహణ, ఉపశమన మార్గాలు ఆచరించండి. తేలికగా జీర్ణం అయ్యే ఆహారం తగినంత తీసుకోండి అలాగే ఇంకో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోవడానికి ప్రయత్నం చేయండి. మెదడు చురుగ్గా పని చేయడానికి ఆహారం, నిద్ర చాల అవసరం అని గుర్తించండి. అనవసర ఆలోచనలు మాని ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నం చేయండి. డాక్టరును సంప్రదించి శక్తి సమకూర్చుకోవడానికి విటమిన్ టాబ్లెట్లు, సిరప్ లాంటివి తీసుకోండి. అనవసరం అయితే సైకాలజిస్టును సంప్రదించండి.

# కాకరతో రక్తహీనత దూరం !

**చేదుగా** ఉన్నట్లు కొందరు కాకరను దూరం పెట్టేస్తారు. నిజానికి అది చేసే మేలును వెలకట్టలేం. కాకరలో ఎ, బి1, బి2, బి3, బి5, బి6, బి9, సి విటమిన్లు, పీచు, పొటాషియం, సోడియం, భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం, క్యాల్షియం, రైబోఫ్లావిన్, రాగి, జింక్, ఐరన్లు ఉన్నాయి.




కాకర తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో చేరిన సూక్ష్మక్రిములు నశిస్తాయి. గాయాలు త్వగా తగ్గుతాయి. కురులు దృఢంగా ఉంటాయి. కంటిచూపు మెరుగవుతుంది. చర్మానికి మెరుపు వస్తుంది. ఎముకలు, దంతాలు పటిష్టంగా ఉంటాయి. కాకర కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. గుండె జబ్బులను నిరోధిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రక్తాన్ని, కాలేయాన్ని శుద్ధి చేస్తుంది. ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులను అరికడుతుంది. రక్తహీనత రాకుండా కాపాడుతుంది. కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నివారిస్తుంది. రోజూ అర చెంచా చొప్పున కాకర రసం తాగుతుంటే మధుమేహం నియంత్రణలో ఉంటుంది. అల్లం, వెల్లుల్లి, నువ్వులు, పల్లీలు, కొబ్బరి లాంటివి జోడిస్తే కాకరకాయలతో అద్భుతాలే చేయొచ్చు. కూర, పచ్చడి, పులుసు, ఇగురే కాదు.. వీటితో కారం, చిప్స్ సైతం చేయొచ్చు. ఇవెంతో బాగుంటాయి కూడా. ఇన్ని సుగుణాలు ఉన్నప్పటికీ కాకరను అతిగా లేదా బలవంతంగా తినడం మాత్రం మంచిది కాదు. అలా చేస్తే వాంతులు, విరేచనాలు లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

# దాహం తీర్చిన సాయి

ఆధ్యాత్మికం

ఒకసారి **నానా సాహెబ్** చండోర్కర్ ఆఫీసు పనిమీద ఒక గ్రామానికి వెళుతూ దారిలో ఉన్న హరిశ్చంద్ర గుట్టను దాటవలసి వచ్చింది. కార్యాలయ సిబ్బందితో గుట్ట ఎక్కుతున్నాడు నాన. సగం దూరం ఎక్కేసరికి మధ్యాహ్నమైంది. అది మండు వేసవి (కనుక ఈ సంఘటన మే నెలలో జరిగి ఉంటుంది) నడి నెత్తిన సూర్యుడున్నాడు. నానకు గొంతుక పిడచకట్టుకుపోయింది. ఆయన అనుచరులంతా దగ్గరలో నీరు ఏమైనా లభ్యమవుతుందేమోనని చూచారు. కానీ, ఫలితం లేదు. నానా తీవ్ర దాహంతో ఉన్నాడు ఏమి చేయటానికి దిక్కుతోచలేదు. నానకు తన ఆరాధ్య దైవమైన సాయి గుర్తుకు వచ్చాడు. వెంటనే సాయిని మనసారా ప్రార్థించాడు. భక్తులందరకు తమ ఇష్ట దైవాలు సమయానికి సహాయం చేస్తాయి. ఈ సంగతి నానాకు తెలుసు. నర్సీ మెహతా హుండీని భగవానుడు గౌరవించాడు. ఏకనాథుని కోసం వంటలవాని రూపాన్ని దాల్చాడు రంగనాథుడు. దామాజీని కాపాడటం కోసం, విఠూ మహర్‌గా అవతరించాడు పాండురంగడు. నానా సాయిబాబా ఇక్కడ ఉంటే బాగుండును అన్నాడు. ఆయన అనుచరులలో కొందరికి రుచించలేదు, ఆ మాట. అదే సమయానికి షిరిడీలో తన ప్రక్కన కూర్చున్న శ్యామాతో సాయి నానా ఆపదలో ఉన్నాడు అన్నాడు. సరిగ్గా అదే సమయానికి కట్టెల మోపు నెత్తిన



పెట్టుకున్న భిల్లుని. 'నీవు కూర్చున్న బండ క్రింద' అని జవాబిచ్చాడు ఆ భిల్లుడు. ఆ బండను తొలగించగానే స్వచ్ఛమైన నీరు ఎగజిమ్మింది. నీటిని తృప్తిగా త్రాగి నడకసాగించాడు నానా తన పరివారంతో. కొంత కాలానికి షిరిడీకి వెళ్లాడు నానా. ఫలాన రోజున, ఫలానా సమయంలో ఏదైనా ఆపదలో ఉన్నారా? అని ప్రశ్నించాడు నానాను శ్యామా. వివరాలు చెప్పాడు నానా. నీటి జాడ చెప్పిన భిల్లుడు సాయే అని అప్పుడు తెలిసింది నానకు. సాయి నానాకు భౌతిక దాహాన్ని తీర్చాడు నీటి జాడను చూపి, ఆధ్యాత్మిక దాహాన్ని కూడా తీర్చాడు గీతార్థాన్ని తెలిపాడు.

**- యం.పి.సాయినాథ్**

# మహిళల ఐసిసి ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన రెండోప్లేస్!



**దుబాయి, జూన్ 11:** ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్‌స్మృతి మంధాన రెండోస్థానంలో ఉన్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీజోన్స్ తాజాగా ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో సత్తాచూపించింది. వెస్టిండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి వన్డేలో ఆమె సంచలన సెంచరీచేసారు. ఈ ప్రదర్శన తర్వాత జోన్స్ మూడు ప్లేస్‌లు ఎగబాకి ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరారు. అంతటితో ఆగిపోలేదు. రెండో వన్డేలో కూడా 98 బంతుల్లో 129 పరుగులుచేసారు. ఈ మంచి ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు. 738 పాయింట్లతో లారా వోల్వార్డ్ ఫస్ట్‌ప్లేస్‌లోను, 727 పాయింట్లతోస స్మృతి మంధాన రెండో ర్యాంక్‌లోను, 719 పాయింట్లతో నటాలీ స్కీవర్‌బ్రంట్ మూడోప్లేస్‌లో ఉన్నారు. ఇపుడు మంచి దూకుడు మీద ఉన్న జోన్స్ ర్యాంకింగ్‌లో మరింత దూసుకుపోతుందన్న అంచనాలున్నాయి. భారత్‌లోజరిగే పర్యటనతో ఆమె ర్యాంకింగ్స్‌లో తన స్థానం మరింత మెరుగుపరుచుకుంటుందని అంచనా.

# నేనేమీ పిచ్చోడిని కాదు.. నాకెందుకు ఆర్సీబీ?

## ఫ్రాంచైజీ కొనుగోలుపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్

**బెంగళూరు,జూన్ 11:** ఆర్సీబీని కొనుగోలు చేస్తున్నారనే వార్తలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పూర్తిగా ఖండించారు. ఆయన మాట్లాడుతూ నేను పిచ్చోడిని కాదు. నేను చాలా కాలంగా కర్ణాటక క్రికెట్ అసోసియేషన్‌తో మాత్రమే అనుబంధం కలిగి ఉన్నాను. అంతే, అంతకు మించి ఏమీ లేదు. నాకు సమయం లేదు. అయితే మేనేజ్మెంట్‌లో భాగం కావాలని నాకు ఆఫర్ వచ్చింది. నాకు ఆర్సీబీతో ఏం పని? నేను కనీసం రాయల్ ఛాలెంజ్ కూడా తాగను అని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆర్సీబీని విక్రయిస్తున్నారనే పుకార్లను జట్టు యజమానులు కూడా పూర్తిగా ఖండించారు. అయితే ఈ వార్తలను ఆర్సీబీ మేనేజ్‌మెంట్ డియాజియో కంపెనీ ఖండించింది. ఆర్సీబీ ఫ్రాంచైజీని విక్రయిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేసింది. ఆ వార్తలన్నీ ఊహాజనితాలేనని వెల్లడించింది. ఆర్సీబీ అమ్మకానికి చర్చలు కూడా జరగలేదని పేర్కొంది. ఇండియాలో ఆల్కహాల్, పొగాకు బ్రాండ్ల ప్రమోషన్‌పై నిషేధం ఉన్నా మా ఉత్పత్తులను ఇతర మార్గాల ద్వారా ప్రచారం చేసుకుంటామని.. దానికి, ఆర్సీబీ అమ్మకానికి ఎలాంటి సంబంధం లేదని కంపెనీ అధికారికంగా ప్రకటనను విడుదల చేసి ప్రచారానికి తెరదించింది. వారు బీఎస్ఈ పర్యవేక్షణ విభాగానికి రాసిన లేఖలో ఈ వార్తలన్నీ కేవలం పుకార్లేనని స్పష్టం చేశారు.



# ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా నికోలస్ పూరన్



**న్యూఢిల్లీ,జూన్ 11:** వెస్టిండీస్ పాకెట్ డైనమైట్ నికోలస్ పూరన్‌ను లక్ వెంటాడింది. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత రోజే ఎంఐ ఫ్రాంఛైజీగా కెప్టెన్‌గా అవకాశం దక్కింది. యూఎస్‌ఏ వేదికగా జరగనున్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)లోని ఎంఐ న్యూయార్క్ జట్టు కెప్టెన్‌గా పూరన్‌ని ఫ్రాంఛైజీ ప్రక టించింది. మా పాకెట్ డైనమైట్ హీరో అంటూ ఎంఐ ఫ్రాంఛైజీ పూరన్‌ని ఆకాశానికి ఎత్తింది. మేజర్ లీగ్ క్రికెట్ 2025 ఇంకో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. గతేడాది ఎంఎల్‌సీలోనే అత్యధిక పరుగులు చేసిన నికోలస్ పూరన్‌ను ఎంఐ న్యూయార్క్ తమ జట్టు కెప్టెన్‌గా బుధవారం ప్రకటించింది.

గతేడాది లీగ్‌లో పూరన్ 388 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.ప్రస్తుత టీ20 క్రికెట్‌లో నికోలస్ పూరన్ ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. ఏ టీ20 లీగ్‌లో అయినా తన మార్క్ బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లకు భయం పుట్టిస్తున్నాడు. ఐపీఎల్ 2025లోనూ తనదైన బ్యాటింగ్‌తో సిక్సర్ల మోత మోగించాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2023లో ఎంఐ న్యూయార్క్‌ని ఛాంపియన్‌గా నిలపడంలో పూరన్ పాత్ర కీలకం. 2023 సీజన్ ఫైనల్‌లో 55 బంతుల్లో 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 137 పరుగులతో నాటౌట్‌గా నిలిచి ఎంఐని ఛాంపియన్‌గా నిలబెట్టాడు. మా హీరో, మా కెప్టెన్ నికోలస్ పూరన్. 29 ఏళ్ల పాకెట్ డైనమైట్, మినీ సూపర్ స్టార్‌ను మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ ముందు ఎంఐ న్యూయార్క్ కెప్టెన్‌గా ప్రకటిస్తున్నాం.ప్రపంచంలోనే భ యం పుట్టించే బ్యాటర్లలో ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఒకడు. ఇప్పుడు ఇతను అత్యున్నత స్థానంలో ఉన్నాడు. నాయ కత్వం స్వీకరించడానికి ఇదే సరైన సమయమనిఎంఐ ఫ్రాంఛైజీ అధికారికంగా వెల్లడించింది. 2016లో విండీస్ జట్టులో అడుగుపెట్టిన పూరన్ 2024లో తన చివరి మ్యాచ్ ఆడాడు. వెస్టిండీస్ తరఫున వన్డే, టీ20 మ్యాచ్‌లలో కలిపి నాలుగు వేలకు పైగా పరుగులు సాధించాడు విండీస్ తరఫున టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పూరన్ నిలిచాడు.

# మూడోప్లేస్‌లో ఉన్న టీమిండియాకు ప్రైజ్‌మనీ ఎక్కువే!

**ముంబై, జూన్ 11:** వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ షురూ అయింది. దక్షిణాఫ్రియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య లార్డ్స్‌లో టైటిల్ సమరం జరుగుతున్నది. డబ్ల్యూటీసీ విజేతలకు చెందిన ప్రైజ్‌మనీని గతంలోనే ఐసీసీ ప్రకటించింది. అయితే విజేత, రన్నరప్ జట్లతో పాటు మూడో స్థానంలో నిలిచిన టీమిండియా జట్టుకు ఎంత ప్రైజ్‌మనీ దక్కుతుందో కూడా వెల్లడించారు. టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్లోకి ఇండియా ప్రవేశించలేదు. కానీ ఆ జట్టుకు ప్రైజ్‌మనీలో భాగంగా 12.33 కోట్లు ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగే మ్యాచ్‌లో విజేతకు 3.6 మిలియన్ల డాలర్లు ఇస్తారు. ఇక రన్నరప్ జట్టుకు 2.1 మిలియన్ల డాలర్ల ప్రైజ్‌మనీ ఇస్తారు. రెండేండ్లపాటు 9 జట్ల మధ్య హోరాహోరీగా సాగిన డబ్ల్యూటీసీ సైకిల్‌లో 69.44 శాతంతో అగ్రస్థానం దక్కించుకున్న దక్షిణాఫ్రికా. 19 టెస్టులాడి 13 విజయాలు, 67.54 శాతంతో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియా.. టైటిల్ కోసం నేటి నుంచి అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్యాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు ప్రయత్నించనున్నది. 2023 జూన్‌లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఇండియాను ఓడించి ఆస్ట్రేలియా టైటిల్ నెగ్గిన విషయం తెలిసిందే. ఇక తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచి చరిత్ర సృష్టించాలని టెంబ బవుమా నేతృత్వంలోని దక్షిణాఫ్రికా ప్రయత్నిస్తోంది.

# తిలక్‌వర్మకు లిఫ్ట్ సూర్యకుమార్‌కు నిరాశే!



## ఐసిసి ర్యాంకింగ్స్ విడుదల

**ముంబయి, జూన్ 11:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) బుధవారం విడుదల చేసిన తాజా టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు లభించాయి. ఐపీఎల్ 2025 సీజన్ కారణంగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు తక్కువగా జరగడంతో, ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు కనిపించలేదు. అయితే, కొందరు ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌లో స్వల్ప మార్పులు సంభవించాయి. బ్యాటింగ్‌లో ట్రావిస్ హెడ్ ఆధిపత్యంతో నిలిచాడు. తిలక్ వర్మకుకొంత లాభమే..పురుషుల టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తన నంబర్ వన్ స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ట్రావిస్ హెడ్ 856 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ 829 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి తన స్థానాన్ని నిలుపుకున్నాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో భారత యువ బ్యాటర్ తిలక్ వర్మకు ఒక స్థానం మెరుగుపడింది. 804 పాయింట్లతో తిలక్ వర్మ నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి ఇంగ్లాండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ తన పేరును ఉపసంహరించుకోవడంతో అతని ర్యాంకు పడిపోయి తిలక్ వర్మకు లాభం చేకూరింది. సాల్ట్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు. భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌కు టీ20 ర్యాంకింగ్స్‌లో నిరాశ ఎదురైంది. 739 పాయింట్లతో సూర్య కుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి చేరుకున్నాడు. 772 పాయింట్లతో సూర్య స్థానాన్ని ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ ఆక్రమించాడు. జోస్ బట్లర్ ఒక స్థానాన్ని మెరుగుపరచుకుని ఐదో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. కాగా వచ్చే వారం కొత్త ఐసీసీ ర్యాంకింగ్ లో కూడా మార్పులు జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే జూన్ 11 నుండి లండన్‌లోని లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2025లో తలపడుతున్నాయి. ఈ కారణంగా కొత్త టెస్ట్ ర్యాంకింగ్‌లో మార్పులు జరగనున్నాయి.

# అయ్యర్‌ను తీసుకోకపోవడం సెలెక్టర్ల తప్పే: గంగూలీ



**ముంబయి,జూన్ 11:** శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్,విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎలాంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా. అని అన్నారు. ఐపీఎల్ తర్వాత మరో జట్టును ఫైనల్ చేర్చిన శ్రేయస్ అయ్యర్ లేకపోవడంపై సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సెలక్టర్లదే తప్పన్నారు.అయ్యర్ ఒకసంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడుకాదు.అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నా అని గంగూలీ పేర్కొన్నారు. శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5అర్థ సెంచరీలు ఉన్నాయి. అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.

# వాణిజ్యం

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 11:** ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరకు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 82,473.02 పాయింట్ల (క్రితం ముగింపు 82,391.72) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,308.91 82,783.51 మధ్య కదలాడింది. చివరకు 123 పాయింట్ల లాభంతో 82,515.14 వద్ద ముగిసింది. నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 25141 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.52గా ఉంది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, టాటా స్టీల్, సన్‌ఫార్మా షేర్లు లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్ట పోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.69డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,354 డాలర్ల వద్ద కొనసాగింది.

# యువతకు సత్య నాదెళ్ల గైడెన్స్

**వాషింగ్టన్, జూన్ 11:** కృత్రిమ మేధకు ఆదరణ పెరుగుతున్న ప్రస్తుత రోజుల్లో కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు, ఔత్సాహిక సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బేసిక్స్‌పై పట్టు సాధించాలని మైక్రో సాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల సూచించారు. టెక్ యూట్యూబర్ సజ్జాద్ ఖాదేతో జరిగిన ఇంటర్వ్యూ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ, ఎఐ కోడింగ్, ఇతర సంక్లిష్టమైన పనులను ఆటోమేట్ చేస్తున్నప్పటికీ టెక్ డెవలప్‌మెంట్‌కు మానవ నైపుణ్యాలు అవసరం అవుతాయని చెప్పారు. బలమైన కంప్యూటేషనల్ థింకింగ్, సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ప్రాథమికాంశాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా సతనయ నాదెళ్ల స్పష్టం చేశారు. సమస్యలను తార్కికంగా పరిష్కరించాలని, నిర్మాణాత్మక సొల్యూషన్స్ సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌గా ఎదిగేందుకు ఎఐ మానవుల ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని సత్య పేర్కొన్నారు. లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో గతంలో



జరిగిన పాడ్‌కాస్ట్‌లో గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ, కంప్యూటర్ కోడింగ్ రాసేందుకు 30శాతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుందని చెప్పారు. మరింత సృజనాత్మక పనుల కోసం మానవ ప్రతిభ తప్పకుండా అవసరం అవుతుందన్నారు. ఎఐ తమ ఇంజినీరింగ్ వేగాన్ని 10శాతం పెంచిందని చెప్పారు.

# ఐపిఒకు 'మీషో'!

**ముంబై, జూన్ 11:** ఇ-కామర్స్ రంగంలో వేగంగా ఎదుగుతున్న సంస్థ మీషో త్వరలో స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ దిశగా ఒక కీలక ముందు అడుగు వేస్తూ కంపెనీ దాని పేరును 'మీషో లిమిటెడ్'గా మార్చుకుంది. గతంలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా ఉన్న మీషో, ఇప్పుడు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారింది. ఐపిఒ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్) తీసుకురావడానికి ముందు ఇది ఒక కీలకమైన చట్టపరమైన ప్రక్రియ, దీంతో కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ వైపు వేగంగా కదులుతోందని సూచిస్తుంది. మీషో ఇంకా ఐపిఒ కోసం డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ఫైల్ చేయనప్పటికీ కంపెనీ ఫైలింగ్‌లో వృద్ధికి వివిధ మార్గాలను అన్వేషిస్తున్నట్లు స్పష్టంగా పేర్కొంది, ఇందులో తగిన సమయంలో ఐపిఒను ప్రారంభించడం ఇంకా భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ చేయటం వంటివి ఉన్నాయి. బ్రోకరేజ్ సంస్థ సిఎల్ఎస్ఎ నివేదిక ప్రకారం, 2024లో భారతదేశం మొత్తం ఇ-కామర్స్ ఆర్డర్‌లలో మీషోకి మాత్రమే 37శాతం వాటా ఉంది. డిసెంబర్ 2024 నాటికి కంపెనీ ప్లాట్‌ఫామ్‌లో ఏటా 187 మిలియన్ల కస్టమర్లు కొనుగోళ్లు చేశారు, ఇది దాని విస్తృత పరిధి ఇంకా వేగంగా పెరుగుతున్న ప్రజాదరణను చూపిస్తుంది. కంపెనీ ఆర్థిక పరిస్థితి అలాగే లాభాల దిశగా అడుగులు: మీషో ఆర్థిక పరిస్థితి ఇప్పుడు మరింత బలోపేతం అవుతోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం 33శాతం పెరిగి రూ.7,615 కోట్లకు చేరుకుంది. ప్రత్యేకత ఏమిటంటే కంపెనీ నష్టం దాదాపు పూర్తిగా తగ్గింది. 2024లో నష్టం కేవలం రూ.53 కోట్లు మాత్రమే, ఇది గత సంవత్సరాల కంటే 97శాతం తక్కువ. దీని అర్థం కంపెనీ ఇప్పుడు లాభాల వైపు దృఢమైన అడుగులు వేస్తోంది. ఐపిఒ ప్రక్రియకు బ్యాంకింగ్ దిగ్గజాలు: మీషో ఐపిఒను సక్సెస్ చేయడానికి కోటక్ మహీంద్రా కేపిటల్, సిటీ గ్రూప్, జెపి మోర్గాన్ అండ్ మోర్గాన్ స్టాన్లీ వంటి ప్రపంచ పెట్టుబడి బ్యాంకులను సలహాదారులుగా నియమించుకుంది. ఈ కంపెనీ 10 బిలియన్ల డాలర్లు అంటే సుమారు రూ.83,000 కోట్లు విలువతో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ కావాలని యోచిస్తోంది. అయితే మీషో ఐపిఒ స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందో చూడాలి.




# భారత్ ఎఐ మార్కెట్ ట్రిపుల్ జంప్

**ముంబై, జూన్ 11:** ఇతర దేశాలతో పోలిస్తే భారత మార్కెట్లో కృత్రిమ మేధ (ఎఐ) వినియోగం అత్యంత వేగంగా పెరుగుతోంది. దీనికి ప్రధానంగా ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో పెట్టుబడులు ఊందపుకోవడం, అభివృద్ధి చెందుతున్న డిజిటల్ వాడకం, నైపుణ్యం ఉన్న ఉద్యోగులు ఎక్కువగా అందుబాటులో ఉండడం వంటి కారణాలతో ఎఐ మార్కెట్ పుంజుకుంటోందని ఒక నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, 2027 నాటికి భారత ఎఐ మార్కెట్ 17 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఇది ప్రస్తుతం ఉన్న పరిమాణం కంటే మూడు రెట్లు అధికం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎఐ టాలెంట్‌లో భారత్ 16శాతం వాటా కలిగి ఉంది. దేశంలో ఉన్న అధిక జనాభా, పటిష్టమైన స్టెమ్ విద్యా వ్యవస్థ ద్వారా ఈ ప్రయోజనం లభించింది. భారత్ తర్వాత ఎక్కువ ఎఐ ప్రతిభ ఉన్న జనాభా అమెరికాలో ఉంది. భారత్ 6 లక్షల కంటే ఎక్కువ ఎఐ స్కిల్స్ ఉన్న వ్యక్తులు, 70 కోట్ల కంటే ఎక్కువ ఇంటర్నెట్ యూజర్లు, గతమూడేళ్లలో 2వేల కంటే ఎక్కువ ఎఐ స్టార్టప్‌లతో ఎఐ ఎకో సిస్టమ్‌ను కలిగి ఉంది. ఈ క్రమంలో 2027 నాటికిరూ.1.45 లక్షల కోట్లకు చేరడంసులభం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగవంతమైన ఎఐ ఆర్థిక వ్యవస్థల లో ఒకటిగా మనదేశం ఉండనుంది.





# యుపిఐ లావాదేవీ రూ.3వేలు దాటితే ఛార్జీలే!

**ముంబై, జూన్ 11:** యూపీఐ లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. కిరాణా దుకాణంలో చిన్న వస్తువుల్ని కొనుగోలు చేయాలన్నా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ తరహా పేమెంట్స్‌పై ఎటువంటి ఛార్జీలు లేవు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీటికి సహకరించాలనేలక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోంది.వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో ఉంది. అంటే 2020 జనవరి నుంచి అమల్లో ఉన్న జీరో ఎండీఆర్ పాలసీకి స్వస్తి పలకాల్సి ఉంటుంది. చిన్న మొత్తం యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ ఛార్జీలు మినహాయింపు కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, అధిక విలువ గల లావాదేవీలపై త్వరలోనే మర్చంట్ రుసుము విధించనున్నారు. పెద్ద వ్యాపారులపై 0.3శాతం ఎండీఆర్ విధించాలని పేమెంట్స్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. ప్రస్తుతం క్రెడిట్, డెబిట్‌కార్డులపై ఎండీఆర్ 0.9శాతం నుంచి 2శాతం వరకు ఉన్నాయి. రూపే కార్డులపై ప్రస్తుతానికి ఎండీఆర్ విధించే ప్రసక్తి లేదని సమాచారం. బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని సమాచారం. ఎండీఆర్ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావాదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతంలోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది.




# ఉద్యోగులను తైవాన్ పంపుతున్న టాటా గ్రూప్..

**ముంబై, జూన్ 11:** దేశంలో సెమీకండక్టర్ల తయారీలో ముందడుగు వేసేందుకు టాటా ఎలక్ట్రానిక్స్ వేగంగా దూసుకుపోతోంది. సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, అసెంబ్లింగ్ అండ్ టెస్ట్ సదుపాయం కోసం కంపెనీ ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ విభాగంలో ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాల కోసం తైవాన్‌కు శిక్షణ నిమిత్తం పంపుతున్నట్లు ఈ పరిణామాలపై అవగాహన ఉన్న వ్యక్తులు తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్ గుజరాత్‌లోని ధోలేరాలో సమీకండక్టర్లకు సంబంధించిన ఫ్యాబ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. దీన్ని నిర్వహించడానికి అవసరమైన ప్రత్యేక నైపుణ్యాల్లో శిక్షణ కోసం తన టెక్నాలజీ భాగస్వామిగా ఉన్న తైవాన్‌కు చెందిన పవర్చిప్ సెమీ కండక్టర్ మాన్యు ఫాక్చరింగ్ కార్పొరేషన్ (పిఎస్ఎంసి)కు 200 మంది ఉద్యోగులను పంపింది. పిఎస్ఎంసిలో ఒకేసారి శిక్షణ ఇచ్చేవారి సంఖ్య పరిమితం కావడంతో కంపెనీ నిర్మాణాత్మక ప్రణాళికను అనుసరిస్తోంది. ఇకపై ప్రతిసారి 50 నుంచి 75 మందిని శిక్షణకు పంపించాలని నిర్ణయించింది. ధోలేరాలో టాటా ఎలక్ట్రానిక్స్ రూ.91వేల కోట్ల విలువైన ఫ్యాబ్ ద్వారా 20వేల మందికిపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలను కల్పించాలని యోచిస్తోంది. అసోంలో రూ.27వేల కోట్ల ఓశాట్ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 27వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.